Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 93 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

ఆదివారం, 12 - 10 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## రైతుల శ్రేయస్సు కోసం లెక్కలేనన్ని సంస్కరణలు తెచ్చాం.. ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ:** రైతులకు కేంద్రంలోని గత కాంగ్రెస్ ప్రభుత్వం చేసేందేమీ లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 2004 నుంచి 2014 వరకూ యూపీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. అయితే బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 11 ఏళ్లుగా రైతుల అభివృద్ధి, స్వయం సమృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుందని వివరించారు. న్యూఢిల్లీలోని అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో శనివారం నాడు జరిగిన ప్రత్యేక కృషి ప్రోగ్రాంలో ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా గత నెలలో అమల్లోకి వచ్చిన జీఎస్‌టీ సంస్కరణతో రైతులు, దేశంలోని గ్రామీణ రంగానికి మరింత ప్రయోజనం చేకూరిందని మోదీ చెప్పారు. రైతుల ఆదాయం పెంచేందుకు, పంటల సాగు వ్యయం తగ్గించేందుకు గత పదేళ్లుగా ఎన్డీయే ప్రభుత్వం ఎరువులపై రూ.13 లక్షల కోట్ల సబ్సిడీ ఇచ్చిందని ప్రధాని మోదీ గుర్తు చేశారు. యూపీఏ పదేళ్లలో రూ.5 లక్షల కోట్లు మాత్రమే సబ్సిడీగా ఇచ్చిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు వ్యవసాయ రంగానికి ప్రభుత్వం బాసటగా నిలుస్తోందని వివరించారు. గత ప్రభుత్వాలకు వ్యవసాయంపై ఎలాంటి విజన్ లేదని విమర్శించారు. వ్యవసాయరంగానికి సంబంధించిన వివిధ శాఖలు ఇష్టారీతిలో వ్యవహరించడం వల్ల దేశంలోని వ్యవస్థాయ వ్యవస్థ బలహీనమ వుతూ వచ్చిందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిలో మార్పులు చేస్తూ విత్తనాల దగ్గర నుంచి మార్కెట్ వరకూ రైతులకు ప్రయోజనాలు చేకూరే లెక్కలేనని సంస్కరణలు తెచ్చామని చెప్పారు.

**వ్యవసాయ ఎగుమతులు రెట్టింపు**

దేశ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు దాదాపు రెట్టింపయ్యాయని, ఆహారధాన్యాలు, పళ్లు, కాయగూరల ఉత్పత్తి సుమారు 90 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెరిగిందని, గతంలో ఇది 64 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉండేదని చెప్పారు. 2014 నుంచి తేనె ఉత్పత్తి రెట్టింపు అయిందని అన్నారు. అభివృద్ధి భారతాన్ని కోరుకుంటే ప్రతి రంగంలోనూ ఇండియా బలపడాల్సి ఉంటుందన్నారు. ఏవో కొన్ని సాధించినంత మాత్రాన తృప్తి పడిపోరాదని సూచించారు. వెనుకబడిన ప్రాంతాలపై దృష్టి పెట్టినప్పుడే గణనీయమైన ఫలితాలు ఉంటా యన్నారు. ఇవాళ యాస్పిరేషనల్ జిల్లాల్లో ప్రసూతి మరణాలు తగ్గాయని, చైల్డ్ హెల్త్ మెరుగైందని, విద్యాప్రమాణాలు పెరిగాయని చెప్పారు. దీంతో ఈ జిల్లాలు ఇతర జిల్లాల కంటే మెరుగైన రీతిలో దూసుకెళుతున్నాయని, ఈ మోడల్ ఆధారంగా వ్యవసాయంలో వెనుకబడిన 100 జిల్లాలను అభివృద్ధి చేసేందుకు దృష్టి సారించామని, ఇందువల్ల అవి మరింత మెరుగైన జిల్లాలుగా మారనున్నాయని చెప్పారు.

## కాలుష్య నియంత్రణ చర్యలు వేగవంతం చేయాలి : పవన్ కల్యాణ్ ఆదేశాలు



**అమరావతి, (రాజధాని వార్తలు):** కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇవాళ (శనివారం) సమీక్ష సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్షలో కాకినాడ జిల్లా యంత్రాంగం పాల్గొంది. ఉప్పాడ తీర ప్రాంతంలో కాలుష్య నియం త్రణ అంశాలపై దిశానిర్దేశం చేశారు పవన్ కల్యాణ్. కాకినాడ జిల్లాలో ఉన్న పారిశ్రామిక కాలుష్యం, మైనింగ్ మూలంగా తలెత్తుతున్న కాలుష్య ఇబ్బందులపై చర్చించారు. కాకినాడలో చేపట్టిన మత్స్యకారులతో మాట.. మంతిలో మత్స్యకారులు ప్రస్తా వించిన అంశాలు, వారి సందేహాలపై పీసీబీ నుంచి వివరాలు తీసుకున్నారు పవన్ కల్యాణ్. పొల్యూషన్ ఆడిట్‌కి అనుసరిం చాల్సిన విధివిధానాలపై చర్చించారు. కాకినాడ జిల్లాతోపాటు గోదావరి జిల్లాల్లో ఉన్న కాలుష్య పరిస్థితులు, పర్యావరణ పరి రక్షణపై వివరాలు అడిగి పవన్ కల్యాణ్ తెలుసుకున్నారు.

## అర్ధరాత్రి గజరాజుల బీభత్సం



**తిరుపతి, (రాజధాని వార్తలు):** జిల్లాలోని చంద్రగిరి మండలం యల్లంపల్లిలో గజరాజులు బీభత్సం సృష్టించాయి. అర్ధరాత్రి గ్రామంలోకి వచ్చిన ఏనుగుల గుంపు.. పంట పొలాలపై దాడి చేసి పూర్తిగా ధ్వంసం చేశాయి. 7 పెద్ద ఏనుగులు, 2 చిన్న ఏనుగుల గుంపు గ్రామ పరిసరాల్లోకి చొరబడింది. అర్ధరాత్రి ఏనుగుల భీకర శబ్దాలతో గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. రైతులు పండించిన వరి పంట, గడ్డివాము, ఫెన్సింగ్ కూసాలు, నీటి పైపులను ఏనుగులు పూర్తిగా ధ్వంసం చేసాయి. పుంగనూరు నియోజకవర్గం, పులిచర్ల మండలం నుంచి యల్లంపల్లికి గజరాజులు చేరినట్లు రైతులు అనుమానిస్తున్నారు. వెంటనే ఈ విషయాన్ని అటవీశాఖ అధికారులకు గ్రామస్తులు తెలియజేశారు. హుటాహుటిన గ్రామానికి చేరుకున్న ఫారెస్ట్ అధికారులు.. ఏనుగులను అడవివైపు తరలించేందుకు ప్రయత్నిస్తున్నారు. గ్రామస్తులు కూడా అటవీ శాఖ అధికారులకు సహాయంగా నిలిచారు. ఏనుగుల గుంపు బీభత్సంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. పంటలను మొత్తం ఏనుగులు నాశనం చేయడంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడెప్పుడు ఏనుగులు గ్రామాన్ని వీడి అడవిలోకి వెళ్లిపోతాయా అని ప్రజలంతా ఎదురు చూస్తున్న పరిస్థితి. వాటిని అడవిలోకి తరలించేందుకు అటవీ అధికారులు విశ్వప్రయత్నం చేస్తున్నారు.

## అలా ఉంటే జగన్ తట్టుకోలేడు...పల్లా షాకింగ్ కామెంట్స్



**అమరావతి, (రాజధాని వార్తలు):** కూటమి ప్రభుత్వం మూడు ప్రాంతాలనూ సమానంగా అభివృద్ధి చేస్తోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... విశాఖపట్నం దేశంలో అతిపెద్ద డేటా వ్యాలీగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖ వరల్డ్ డేటా సెంటర్‌గా మారబోతుందని తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడిదారులు వైసీపీ నాయకుల వల్ల భయపడిపోతున్నారని మండిపడ్డారు. 2047 లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని వెల్లడించారు. మెడికల్ కాలేజీలు, స్టీల్ ప్లాంట్ ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేట్‌పరం కావని స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీలు పూర్తి కావాలంటే రూ.7,300 కోట్లు కావాలన్నారు. కాలేజీ లను పూర్తి చేయకుండా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వైసీపీపై ఫైర్ అయ్యారు పల్లా. పీపీపీ విధానం వల్ల ఎవరికీ నష్టం జరగద న్నారు. లిక్కర్ వ్యవహారంలో తాము ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదని చెప్పారు. గత పాలకులు చేసిన పాపాలే ఇప్పుడు శాపాలయ్యాయని విమర్శించారు. అక్రమ లిక్కర్ వ్యవహారంలో ఎంతటి వారున్నా కచ్చితంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అంటే తమకు ఎనలేని గౌరవం ఉందని.. బొత్సకు జగన్ వల్లే ప్రాణహాని ఉందన్నారు. కూటమి నాయకుల నుంచి కానీ.. ప్రభుత్వం వల్ల కానీ బొత్సకి ఎటువంటి హాని లేదని తెలిపారు. ఇటీవల కాలంలో శాసనమండలిలో బొత్స సత్యనారాయణ బాగా ఫోకస్ అవుతున్నారని చెప్పారు. బాబాయ్‌ను ఎవరు చంపారో అందరికీ తెలుసని అన్నారు. తనని దాటి వెళ్లిపోతున్నారంటే జగన్ తట్టుకోలేరంటూ పల్లా శ్రీనివాస్ వ్యాఖ్యలు చేశారు.

## ప్రధాని మోదీ ఏపీ పర్యటన షెడ్యూల్ ఖరారు.. వివరాలివే..



**కర్నూలు, (రాజధాని వార్తలు):** ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఈనెల 16వ తేదీన కర్నూలు జిల్లా పర్యటనకు ప్రధాని మోదీ రానున్నారు. ఉదయం 7:50 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బయల్దేరనున్నారు ప్రధాని మోదీ. 16వ తేదీన ఉదయం 10:20 గంటలకు కర్నూలు ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుని.. అనంతరం హెలికాప్టర్‌లో సున్నిపెంటకు బయలుదేరుతారు. అక్కడ నుంచి ఉదయం 11:10 గంటలకు రోడ్డు మార్గంలో శ్రీశైలం భ్రమరాంబ గెస్ట్ హౌస్‌కి చేరుకోనున్నారు ప్రధాని. 16వ తేదీన ఉదయం 11:45 గంటలకు భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకోనున్నారు. మధ్యాహ్నం 1:40 గంటలకు సున్నిపెంటలో హెలిప్యాడ్ నుంచి నన్నూరు హెలిప్యాడ్‌కు బయలుదేరనున్నారు. మధ్యాహ్నం 2:30 గంటలకు రాగమయూరి గ్రీన్ హిల్స్ వెంచర్‌కు చేరుకుని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం రాగమయూరి గ్రీన్ హిల్స్‌లో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో పాల్గొంటారు. సాయంత్రం 4 గంటల వరకు బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు. అనంతరం కర్నూలు ఎయిర్ పోర్ట్ నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్తారు. ఈ మేరకు ప్రధాని కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.

## రాహుల్‌కు నోబెల్ శాంతి బహుమతి..!: కాంగ్రెస్ నేత



**న్యూఢిల్లీ:** వెనిజులాలూ శాంతి ప్రక్రియ నెలకొల్పే క్రమంలో ప్రజాస్వామ్య హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన ప్రతిపక్ష నేత, కార్యకర్త మరియా కొరినా మచాడో నోబెల్ బహుమతికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఆమెపై ప్రశంసల వర్షం కురుస్తోంది. అయితే ఆమెకు లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ఎంపీ రాహుల్ గాంధీకి సారూప్యత ఉందని కాంగ్రెస్ పార్టీ నేత సురేంద్ర సింగ్ రాజ్‌పుట్ అభిప్రాయ పడ్డారు. వెనెజువెలాలో ఆమె ప్రజాస్వామ్య హక్కుల కోసం పారాటం చేస్తే.. భారత్‌లో రాజ్యాంగాన్ని రక్షించేందుకు రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని స్పష్టం చేశారు. ఆయన సైతం ఈ శాంతి బహుమతికి అర్హుడని తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలి లోక్‌సభ స్థానం నుంచి ఆయన గెలుపొందారన్నారు. ఈ మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సురేంద్ర సింగ్ రాజ్‌పుట్ తన ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

**రాజ్యాంగంపై దాడంటూ..**

ప్రధాని నరేంద్ర మోదీతోపాటు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని అంతం చేసేందుకు కుట్రలు చేస్తోం దని రాహుల్ గాంధీ విమర్శిస్తున్నారు. వివిధ సందర్భాల్లో పలు వేదికపై నుంచి ఆయన ఈ తరహా విమర్శలు సంధిస్తున్నారు. అలాగే ప్రజల ప్రజాస్వామ్య హక్కులతోపాటు భారత రాజ్యాంగాన్ని సైతం రక్షించేందుకు తాను యుద్ధం చేస్తున్నట్లు ఇప్పటికే పలు మార్లు రాహుల్ గాంధీ ప్రకటించిన విషయం విదితమే.

**రాహుల్ వ్యాఖ్యలు.. తోసిపుచ్చిన బీజేపీ**

అయితే రాహుల్ గాంధీ చేసిన ఈ ఆరోపణలను బీజేపీ ఇప్పటికే తోసిపుచ్చింది. కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడైన రాహుల్ గాంధీ భారత వ్యతిరేక శక్తుల జెండా మోసే వ్యక్తిగా అభివర్ణించింది. ఆయన స్వభావమే అంత అని బీజేపీ ఇప్పటికే వివరించింది.

## యువ వ్యాపారి గుప్తా హత్య కేసులో పూజా శకున్ పాండే అరెస్టు

**అలీగఢ్:** ఉత్తరప్రదేశ్ యువ వ్యాపారి అభిషేక్ గుప్తా హత్య కేసులో ప్రధాన నిందితురాలైన అఖిల భారత్ హిందూ మహాసభ ఆఫీస్ బేరర్ పూజా శకున్ పాండేను పోలీసులు భరత్‌పూర్‌లో శనివారం నాడు అరెస్టు చేశారు. అభిషేక్ గుప్తా (25) సెప్టెంబర్ 26న హథ్రాస్‌కు వెళ్లేందుకు అలీగఢ్‌లోని రోరావర్ ప్రాంతంలో తన తండ్రితో కలిసి బస్సు ఎక్కుతుండగా ఇద్దరు దుండగులు తుపాకీతో కాల్చి పారిపోయారు. గుప్తా అక్కడికక్కడే మరణించారు. ఈ ఘటన తీవ్ర సంచలనమైంది. అభిషేక్ గుప్తాను కాల్చిచంపిన మహమ్మద్ ఫజల్‌ను పోలీసు అరెస్టు చేయగా, ఈ హత్యకు పూజ, ఆమె భర్త రూ.3 లక్షల సుపారీ ఇచ్చారని నిందితుడు పోలీసుల ముందు ఒప్పుకున్నాడు. పూజ, ఆమె భర్త అభిషేక్ ఫోటో చూపించారని, రూ.1 లక్ష ముందుగా చెల్లించారని వెల్లడించాడు. హత్య జరిగిన రోజు రాత్రే పూజ, ఎబీహెచ్ఎం ప్రతినిధిగా ఉన్న ఆమె భర్త అశోక్ పాండేపై పోలీసులు కేసు నమోదు చేశారు. అశోక్ పాండే, ఇద్దరు షూటర్లను పోలీసులు అరెస్టు అరెస్టు చేసినప్పటికీ పూజా శకున్ పాండే పరారీలో ఉన్నారు. ఈ నేపథ్యంలో పూజా శకున్ పాండేను సైతం పోలీసులు శనివారం నాడు అరెస్టు చేసి విచారణ జరుపుతున్నారు. పూజా శకున్ పాండే, ఆమె భర్త అశోక్ పాండేలకు షూటర్లు ఇద్దరూ ఏడెనిమిదేళ్లుగా బాగా తెలుసునని, నెల రోజుల క్రితం వాళ్ల ఇంట్లో వెల్డింగ్ వర్క్ కూడా చేశారని పోలీసుల ఇంటరాగేషన్‌లో వెల్లడైంది. అభిషేక్ గుప్తాను చంపేందుకు ఆ ఇద్దరు షూటర్లకు 3 లక్షలు సుపారీ ఇచ్చినట్టు కూడా విచారణలో తేలినట్టు పోలీసులు తెలిపారు. ఆగస్టు-సెప్టెంబర్ మధ్య ఫజల్‌ను అశోక్ పాండే 27 సార్లు, పూజా శకున్ పాండే 11 సార్లు కాంటాక్ట్ చేసినట్టు కాల్ రికార్డుల్లో వెల్లడైంది. పూజా శకున్ పాండే గతంలో మహాత్మాగాంధీని హత్య చేసిన నాథూరామ్ గాడ్సేని బహిరంగంగా ప్రశంసించడంతో ఒక్కసారిగా ప్రచారంలోకి వచ్చింది.



## మైలవరం కళాశాలలో మేరా యువభారత్ మై భారత్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్





**మైలవరం, (రాజధాని వార్తలు):** కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ మేర యువ భారత్ మై భారత్ ఆధ్వర్యంలో స్థానిక మైలవరం లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల నందు బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రధానమంత్రి ఆదేశాల మేరకు ఫిట్ ఇండియా మరియు ఫిజికల్ యాక్టివిటీస్‌ని ముందు తీసుకెళ్లడంలో మై భారత్ మేరా యువభారత్ ఈ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. మైలవరం లక్కిరెడ్డి బాలి రెడ్డి కళాశాల నందు బాయ్స్ క్యాటగిరీ వాలీబాల్ షాట్ పుట్ మరియు రన్నింగ్ ఉమెన్స్ క్యాటగిరి కబాడీ రన్నింగ్ షార్ట్ పుట్ వంటి గేమ్స్ అండ్ స్పోర్ట్స్‌ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కళాశాల వయసు ప్రిన్సిపల్ డాక్టర్ బి రమేష్ రెడ్డి మరియు స్థానిక మైలవరం స్టేషన్ ఎస్ఐ కృష్ణా రెడ్డి ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి శివహరి ప్రసాద్ అసిస్టెంట్ ఎన్ఎస్ఎస్ అధికారి ఎస్ ఉమామహేశ్వర్ రెడ్డి ఫిజికల్ డైరెక్టర్ ఎన్ వి రాజ్ కుమార్ మరియు బేబీ రాణి మరియు మైభారత్ టీం తదితరులు పాల్గొని నిర్వహించి గేమ్స్‌లో కబాడీ మరియు వాలీబాల్ నందు పాల్గొన్న పురుషులకు భాగం మరియు మహిళా విభాగం విన్నర్స్‌కి మరియు రన్నర్స్‌కి సర్టిఫికెట్స్‌తో పాటు మెడల్స్ కప్పులను అందించడం జరిగింది. అదేవిధంగా అథ్లెటిక్స్ రన్నింగ్ అండ్ షాట్ పుట్‌నందు పాల్గొన్న పురుషులు మరియు మహిళలకు మొదటి దద మరియు రెండో బహుమతి మరియు మూడో బహుమతి కింద మెడల్స్ మరియు కప్స్‌ను అందజేయడం జరిగింది.

# నెల్లూరులో మొట్టమొదటిసారిగా విదేశీ జలకన్యలతో విన్యాసాలు



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని ఎస్ వి జి కాలేజ్ గ్రౌండ్ లో నెల్లూరు నగర చరిత్రలో మొట్టమొదటిసారిగా సాగర కన్య ఎక్కడో విదేశాల్లో పేరుగాంచిన మెర్మడ్ షో ఎటువంటి ఆక్సిజన్ మాస్క్ లేకుండా పది అడుగుల వాటర్ టన్నెల్లో విదేశీ కన్యలతో విన్యాసాలు జలకన్యలచే అద్భుత కల్పనని నిజంగా ఉన్నాయా అని మైమరిపించే విధంగా మన నెల్లూరు ప్రజలు ఆనందంగా వీక్షించే విధంగా ఏర్పాటు చేశామని ఎగ్జిబిషన్ నిర్వాహకులు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా, కెనడా దేశాల సరిహద్దులలో ఉన్న ప్రపంచ ప్రఖ్యాత గాంచిన నయాగరా జలపాతం అని 19 అడుగుల వెడల్పు 25 అడుగుల ఎత్తుతో ఏర్పాటు చేశామని అలాగే 230 అడుగుల భారీ ముఖ ద్వారాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు ఈ ఎగ్జిబిషన్లో 50కి పైగా క్లాత్, బ్యాంగిల్స్, గృహోపకరణ వస్తువులు వంటి అనేక రకాల స్టాల్స్‌ని జెయింట్ వీల్, కొలంబస్ వంటి అనేక రకాల ఎమ్యూజ్మెంట్ ఏమ్యూజ్ మెంట్ రైట్స్‌ని ఏర్పాటు చేశామని 50 రోజులు పైగా నడిచే ఈ ఎగ్జిబిషన్‌ని నెల్లూరు ఎస్విజిఎస్ కాలేజీ గ్రౌండ్స్ ఎన్టీఆర్ నగర్ హైవే దగ్గర ఏర్పాటు చేసి మా పినాకిని ఎగ్జిబిషన్‌ను 10/10/ 2025 శుక్రవారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభం అవుతుందని తెలియజేశారు ప్రతిరోజు సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 10:00 వరకు మరియు సెలవు రోజుల్లో మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి పది గంటల వరకు జరుగుతుంది కావున సకుటుంబ సమేతంగా




విచ్చేసి పిల్లలు పెద్దలు అద్భుతమైన మధుర ఆనందాన్ని పొందాలని కోరుతున్నట్లు కావున సకుటుంబ సమేతంగా విచ్చేసి పిల్లలు పెద్దలు అద్భుతమైన మధుర ఆనందాన్ని పొందాలని నిర్వాహకులు మీడియా సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం రాజారెడ్డి, ఎస్ కె బాబు, గడ్డం అచ్చయ్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరి వుడ్ కట్లరీ కళానైపుణ్యాన్ని ప్రోత్సహించండి

### - జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లకు సూచించిన సీఎం




**నెల్లూరు, వెంకటాచలం, (రాజధాని వార్తలు):** “చాలా బాగుంది... ఉదయగిరి వుడ్ కట్లరీని ప్రోత్సహించండి..జిల్లాకు మంచి గుర్తింపు వస్తుంది” అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లకు సూచించారు. శుక్రవారం వెంకటాచలం మండలం ఈదగాలి గ్రామంలో నందగోకులం లైఫ్‌స్కూల్, నంది పవర్‌బుల్ ప్రాజెక్టు, విశ్వసముద్ర బయో ఎనర్జీ ఈథనాల్ ప్రాజెక్టులను ప్రారంభించిన సందర్భంగా, హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి స్వాగతం పలుకుతూ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఉదయగిరి ఉడ్ కట్లరీని బహుకరించగా సీఎం చాలా బాగుందని కితాబిచ్చారు. సంప్రదాయ చెక్క పనిని ఆధునిక రూపంలో తీర్చిదిద్దుతూ తయారు చేసే ఈ చెక్క కట్లరీలు స్పూన్లు, ఫోర్కులు, కత్తులు, బౌల్స్, వంట సామాన్లు, డెకరేటివ్ వస్తువులు అందం, నాణ్యతలో ప్రత్యేకమైనవిగా దేశవ్యాప్తంగా మంచి గుర్తింపుపొందాయి. సుమారు 150 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ కళ ఇప్పుడు ఉదయగిరి ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపునిచ్చింది. ప్రతి వస్తువు జాగ్రత్తగా చేతిపనితో, నాణ్యమైన పరికరాలతో రూపొందించబడుతుంది.

తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయ కళను నేటి తరం కళాకారులు ఆధునిక డిమాండ్‌కి అనుగుణంగా పునరుద్ధరిస్తూ, వారికి ప్రోత్సాహం అందించాలని సీఎం చంద్రబాబు జిల్లా కలెక్టర్‌కు సూచించారు. జిల్లాలో హస్తకళలను, కళాకారులను ప్రోత్సహించడం వలన కళాకారుల జీవన ప్రమాణాలు మెరుగుపడి వారి ఆర్థిక పరిస్థితి మారుతుందని, జిల్లాలో స్వయం ఉపాధికి అవకాశాలు మెరుగుపడి ఆర్థికంగా అభివృద్ధి సాధ్యమవుతుందని సీఎం సూచించారు.

## ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ కోడిగుడ్డు దినోత్సవం







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలోని ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ గుడ్డు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో 500 మందికి ఉడికించిన కోడిగుడ్లు బెజవాడ సునీల్ రెడ్డి దాతృత్వంతో పంచడమైనది గుడ్డు యొక్క ప్రాముఖ్యతను గుడ్డులో ఉండే విటమిన్లు ప్రోటీన్లు అవి శరీరానికి కలుగజేసే ఉపయోగాలను గురించి వివరించడమైనది నెక్ మాజీ జోనల్ చైర్మన్ అయినా నలుబోలు బలరామయ్య నాయుడు ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరము అక్టోబర్ రెండవ శుక్రవారం నిర్వహిస్తూ క్రీడాకారులకు వాకర్స్ కు గుడ్లను పంపిణీ చేయడం జరుగుచున్నది ఈ కార్యక్రమంలో నలుబోలు బల రామయ్య నాయుడు, ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ట్రెజరర్ మాగంటి ప్రసాద్. ఏవిపి ఏకొల్లు రాఘవ రెడ్డి షేక్ నసీర్ అహ్మద్, బెల్లం చెంచయ్య నాయుడు, పత్తిపాటి రమణయ్య, టి హరిబాబు నాయుడు, బి సదా నందారెడ్డి, కాగోళ్ళ శివయ్య, కె వెంకటరమణ, వి ఆదినారాయణరెడ్డి, మన్నేపల్లి సురేష్, గణపర్తి వెంకటేశ్వర్లు నాయుడు, దాసరాజు వెంకటరాజు, కిలారి మధుసూదనరావు, తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ప్రోత్సాహకంగా క్రికెట్ కిట్ల అందజేత

### - కోవూరు మండల యువతకు క్రీడా కిట్ల పంపిణీ - క్రీడల్లో రాణించి నియోజకవర్గానికి మంచి పేరు తేవాలి - ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** యువతను క్రీడల్లో ప్రోత్సహించే ఉద్దేశంతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా కిట్లను అందజేస్తున్నట్లు కోవూరు ఎమ్మెల్యేవేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విపిఆర్ వికాస్ కార్యక్రమంలో భాగంగా కోవూరు మండలం పడుగుపాడు బిట్ – 1, బిట్ – 2 లకు సంబంధించిన యువకులకు 15 క్రికెట్ కిట్లను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి క్రీడాకారులను ప్రోత్సహించడంలో ఎప్పుడూ ముందుంటారని, ఆయన ప్రోత్సాహంతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విపిఆర్ వికాస్ పేరుతో యువతకు కిట్లు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. యువత క్రీడల్లో రాణిస్తే తాము ఎంతో సంతోషిస్తామని వెల్లడించారు. యువత క్రీడల్లో రాణిస్తూ అటు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం పొందాలన్నారు. యువతను ప్రోత్సహించేందుకు ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్, టిడిపి నాయకులు జెట్టి మదన్ రెడ్డి పడుగుపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు రమేష్ మరియు కరేటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు విపిఆర్ దంపతుల చేయూత

### - ఉత్తమ ప్రతిభ చూపిన భవిత విద్యార్థులకు ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం - షైనింగ్ స్టార్ అవార్డులు -2025 కార్యక్రమంలో విద్యార్థుల ప్రతిభను తెలుసుకున్న విపిఆర్ దంపతులు - విద్యార్థుల చదువులకు అండగా ఉంటామని నాడు హామీ - నేడు ఆర్థిక సహాయం అందించడంతో విద్యార్థుల ముఖాల్లో చిరునవ్వులు - సంతోషం వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు మరోసారి తమ గొప్ప మనసును చాటారు. తాము మాట ఇస్తే.. తప్పకుండా అండగా నిలబడతామంటూ రుజువు చేశారు. ఉత్తమ ప్రతిభ చూపిస్తూ.. మంచి ఫలితాలు సాధించిన దివ్యాంగ విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నారు. గురువారం విపిఆర్ నివాసంలో కళాశాల ఫీజుల నిమిత్తం విద్యా స్వరూపిణికి 1 లక్ష 30 వేలు, సిరివల్లికి 1 లక్ష 25 వేలు, భవాని పూజితకు 30 వేలు అందజేశారు. వారి తల్లిదండ్రులకు ఈ మేరకు నగదు అందజేశారు. ఈ ఏడాది జూన్ 9న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన షైనింగ్ స్టార్స్ అవార్డుల కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లూరు, పొదలకూరు భవిత కేంద్రాల్లో పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యా స్వరూపిణి, భవాని పూజిత, సిరివల్లి అనే దివ్యాంగ విద్యార్థులు షైనింగ్ స్టార్ అవార్డులు సాధించారు. ఈ నేపథ్యంలో వారి ప్రతిభను గుర్తించిన ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతమ్మ.. ముగ్గురు చిన్నారుల ఉన్నత చదువులకు తాము అండగా ఉంటామని నాడు హామీ ఇచ్చారు. చిన్నారుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా మాట్లాడారు. నాడు ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం ఇంటర్ చదువుతున్న ముగ్గురు విద్యార్థుల ఫీజుల నిమిత్తం విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా స్వరూపిణికి 1 లక్ష 30 వేలు, సిరివల్లికి 1 లక్ష 25 వేలు, భవాని పూజితకు 30 వేలు అందజేశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులు చిన్నారులను ఆశీర్వదించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. వారు ఎంత వరకు చదువుకుంటే అంతవరకు అండగా నిలుస్తామని స్పష్టం చేశారు.

విపిఆర్ దంపతుల చేయూతపై విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అడగకుండానే అండగా నిలిచి తమ పిల్లల చదువుల బాధ్యతను తీసుకున్నవారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిజేశారు. కార్యక్రమంలో ఏపీసీ వెంకట సుబ్బయ్య, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ ప్రసాద్‌రావు, ఎంఈవో మురళి, ఐఈఆర్‌టీలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడుకు స్వాగతం పలికిన అబ్దుల్ అజీజ్




**సర్వేపల్లి నియోజకవర్గం, (రాజధాని వార్తలు):** వెంకటాచలం మండలం ఈదగాలి గ్రామంలో బయో ఎనర్జీ ఇథనాల్ ప్లాంట్, నందగోపాలం లైఫ్ స్కూల్ ను ప్రారంభించేందుకు విచ్చేసిన ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకు ఈదగాలి లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద టీడీపీ ఎంపీలు ఎమ్మెల్యేలు, నాయకులతో కలిసి ఘన స్వాగతం పలికిన నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్.

# దేశంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలుపుతాం

**- టెక్నాలజీని అందుపుచ్చుకుని అభివృద్ధి సాధిస్తాం - రూ.88 వేల కోట్లతో విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు**
**- రైతులు-పర్యావరణ సంక్షేమం, పశుజాతుల పరిరక్షణ, విద్యార్థులకు నందగోకులం లైఫ్ స్కూల్ పేరిట మూడు ప్రాజెక్టులను ప్రారంభించిన సీఎం**
**- వినూత్న ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టిన చింతాశశిధర్ ఫౌండేషన్‌కు సీఎం అభినందనలు - శరవేగంగా నెల్లూరు జిల్లా అభివృద్ధి : సీఎం**

















**నెల్లూరు/వెంకటాచలం, (రాజధాని వార్తలు):** 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ నెంబర్ వన్ ఆర్థిక వ్యవస్థగా తయారవుతుందని, అదే స్పూర్తితో దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలుపుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. శుక్రవారం నెల్లూరుజిల్లా వెంకటాచలం మండలం ఈదగాలి గ్రామంలో శశిధర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన నందగో కులం లైఫ్‌స్కూల్, సేవ్ ద బుల్, విశ్వసముద్ర బయో ఎనర్జీ ఇథనాల్ ప్లాంట్‌ను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ 24 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన విశ్వస ముద్ర బయో ఎనర్జీ ఎథనాల్ ప్లాంట్ రోజుకు 200 కిలోలీటర్ల ఇథనాల్ ను ఉత్పత్తి చేస్తోందని, దీని కోసం 15 వేల టన్నులకు పైగా పాడైన బియ్యం, నూకలు, పంట వ్యర్థాల కొనుగోలు ద్వారా రైతులకు మేలు జరుగుతోందన్నారు. రైతుల సంక్షేమంతో పాటు ఇథనాల్ తయారు చేస్తూ దేశ ప్రగతికి తోడ్పడు తున్నారన్నారు. అలాగే పశు సంపదను, మన వారసత్వాన్ని కాపాడేందుకు ట్రెడ్‌మిల్ మిషన్‌పై ఎద్దులతో వ్యాయామం చేయిస్తూ విద్యుత్‌ను ఉత్పత్తి చేసేలా నూతన ప్రయోగం చేయటం అభినందనీయమన్నారు. ఇక్కడి గోశాలలో సుమారు 400 పైగా పశుజాతులను సంరక్షిస్తూ మన వారసత్వ సంపదను ముందుకు తీసుకెళ్లడం గొప్ప విషయంగా సీఎం చెప్పారు. నంద గోకులం లైఫ్ స్కూల్ ద్వారా ప్రతిభ కలిగిన, ఆర్థికంగా వెనుకబడిన వారికి ఉత్తమ విద్యను అందిస్తున్న చింతాశశిధర్ ఫౌండేషన్ ను సీఎం అభినందించారు. సమాజానికి తిరిగి ఇవ్వటం అనే కాన్సెప్టులో భాగమే పీ4, డబ్బులు ఇవ్వటం ఒక్కటే కాదు చేయూత ఇవ్వడమూ ముఖ్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జీరో పావర్టీ పీ4 లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లటం అందరికీ ఆదర్శనీయ మన్నారు.

**నెల్లూరు జిల్లాలో అభివృద్ధి పరుగులు**

శరవేగంగా నెల్లూరుజిల్లా అభివృద్ధి సాధిస్తున్నట్లు సీఎం చెప్పారు. సోమశిల, కండలేరు లాంటి మంచి ప్రాజెక్టులు నెల్లూరు జిల్లాలో ఉన్నాయని, 150 టీఎంసీల నీళ్లు ఈ రెండు ప్రాజెక్టుల్లో ఉన్నాయన్నారు. భవిష్యత్తులో నీటి కొరత లేకుండా ఈ ప్రాజెక్టుల్లో నీటి నిల్వ ఉంచుతున్నట్లు చెప్పారు. కృష్ణపట్నం పోర్టు, రామాయపట్నం పోర్టు, దుగరాజపట్నం పోర్టులు కూడా జిల్లా అభివృద్ధికి కీలకంగా మారనున్నట్లు చెప్పారు. దగదర్తి విమానాశ్రయం కూడా త్వరలోనే వస్తుందన్నారు. బీపీసీఎల్ గ్రీన్ ఫీల్డ్ రిఫైనరీ, క్రిబ్ కో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ కూడా రాబోతోందన్నారు. పెద్దఎత్తున పరిశ్రమలతో నెల్లూరు జిల్లా రూపురేఖలు పూర్తిగా మారనున్నట్లు సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నామని సీఎం చెప్పారు. రూ.88 వేల కోట్లతో దేశ చరిత్రలోనే అతిపెద్ద పెట్టుబడిగా విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు కాబోతోందన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కు ఆల్గారిథమ్స్ కూడా రాసేలా మన పిల్లలు సిద్ధం అవుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఇథనాల్ ప్లాంట్ ద్వారా పర్యావరణానికి మేలు కలగటంతో పాటు రైతులకూ ఆదాయం చేకూరుతుందన్నారు. పరిశ్రమలను ఎప్పుడూ ప్రోత్సహిస్తూ భవిష్యత్‌తరాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు సీఎం చెప్పారు. ఈ కార్యక్రమాల్లో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి, సర్వేపల్లి, కోవూరు, నెల్లూరు రూరల్, కందుకూరు, కావలి, గూడూరు, వెంకటగిరి, సూళ్లూరుపేట శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, దగుమాటి కృష్ణారెడ్డి, పాశం సునీల్ కుమార్, కురుగొండ్ల రామకృష్ణ, నెలవల విజయశ్రీ, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పీ డా.అజితా వేజండ్ల, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు అనూష, వంశీకృష్ణ, పావని, విశ్వసముద్ర గ్రూపు ప్రతినిధులు, జిల్లాస్థాయి అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వి.ఎస్.యూలో జాతీయ విద్యా విధానంలో భాగంగా ప్రత్యేక కార్యక్రమాలు



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వి.ఎస్.యూ) లో జాతీయ విద్యా విధానంలో భాగంగా ఈ రోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఉదయం "Multidisciplinary Learning in Higher Education Institutions" అంశంపై గ్రూప్ డిస్కషన్ జరగగా, మధ్యాహ్నం "Digital India" అంశంపై పోస్టర్ ప్రెజెంటేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "భారతదేశం భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది. వారికి సమగ్ర విద్య అందించడమే NEP 2020 యొక్క ప్రధాన లక్ష్యం. పాత పద్ధతుల నుంచి బయట పడుతూ, విద్యార్థులు కొత్త ఆలోచనలతో ముందుకు సాగి సమాజంలో మార్పుకు దోహదపడాలి," అని అన్నారు. Multidisciplinary Learning పద్ధతి ద్వారా విద్యార్థులు ఒక్క సబ్జెక్ట్‌కే పరిమితం కాకుండా పలు రంగాలపై అవగాహన పెంపొందించుకోవచ్చు. ఉదాహరణకు, సైన్స్ విద్యార్థి ఆర్థికశాస్త్రం లేదా కంప్యూటర్ అప్లికేషన్లను నేర్చుకోవడం ద్వారా సమగ్ర జ్ఞానాన్ని పొందగలరు. ఈ విధానం సృజనాత్మకతను, ఆలోచనా విస్తృతిని పెంచుతుంది." Digital India వంటి కార్యక్రమాలు విద్య, పరిపాలన, ఆరోగ్యం, వ్యవసాయం వంటి రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నాయి. మన దేశం వేగంగా డిజిటల్ మార్గంలో పయనిస్తోంది. విద్యార్థులు ఈ మార్పులో భాగస్వాములై, కొత్త సాంకేతికతలపై నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి" అని రిజిస్ట్రార్ సూచించారు. "ప్రతి విద్యార్థి తమ ఆలోచనలను స్వేచ్ఛగా వ్యక్తం చేయాలి. ఈ తరహా కార్యక్రమాలు వారి నాయకత్వ లక్షణాలను, బృందపనిని, సంభాషణ నైపుణ్యాలను పెంచుతాయి. విశ్వవిద్యాలయం ఇలాంటి సృజనాత్మక వేదికలను మరింతగా అందించేందుకు కట్టుబడి ఉంది," అని తెలిపారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. పోస్టర్ ప్రెజెంటేషన్‌లో విద్యార్థులు సైబర్ సెక్యూరిటీ, ఈ-గవర్నెన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ వంటి అంశాలపై తమ ఆలోచనలను ప్రతిబింబించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి. హెచ్. విజయ, NEP నోడల్ ఆఫీసర్ డా.ఆర్.మధుమతి, UTSAH నోడల్ ఆఫీసర్ డా. జి. విజయలక్ష్మి, న్యాయ నిర్ణయాలుగా డా టి.విమల, డా జి.మేరీ సందీప, డా. పి.బి.సుచరిత మరియు విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## సీఎం చంద్రబాబు నాయుడుని కలిసిన వేమిరెడ్డి దంపతులు



**వెంకటాచలం, (రాజధాని వార్తలు):** వెంకటాచలం మండలం ఈదగాలి గ్రామంలో విశ్వ సముద్రం బయో ఇథనాల్ ప్లాంట్, ఇతర కార్య క్రమాల్లో పాల్గొన్నందుకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దంపతులు సీఎంని కలిశారు. ఈ సందర్భంగా సీఎంకి వారు స్వాగతం పలికారు.

## చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండడం ఆంధ్రుల అదృష్టం

**- ముఖ్యమంత్రిగా 15 ఏళ్ళు పూర్తి చేసుకున్న చంద్రబాబు నాయుడుకి శుభాకాంక్షలు - ఆపదలో ఉన్న అనారోగ్య పీడితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఓ వరం - అధికారంలోనికి వచ్చిన 16 నెలల్లో సిఎంఆర్‌ఎఫ్ ద్వారా కోవూరు నియోజకవర్గంలో 16 విడతలుగా 387 మందికి 4 కోట్ల 44 లక్షల ఆర్థిక సహాయం అందించాం - ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందివ్వాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయం - నెల్లూరు పార్లమెంట్ పరిధిలో 40 మందికి దాదాపు 1 కోటి రూపాయల సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందించాం : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** పరిపాలనా దక్షత కల్గిన చంద్రబాబు నాయుడు పాలనలో ఆంధ్రప్రదేశ్ ప్రగతి పథంలో దూసుకుపోతుందన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. నెల్లూరు నగరం మాగుంట లేఔట్‌లోని విపిఆర్ నివాసంలో కోవూరు నియోజకవర్గం మరియు నెల్లూరు పార్లమెంట్ పరిధిలోని 36 మంది అనారోగ్య పీడితులకు 48 లక్షల 47 వేలు విలువ చేసే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణి చేశారు. ముఖ్యమంత్రిగా 15 ఏళ్ళు పూర్తి చేసుకున్న చంద్రబాబు నాయుడు గారికి ఆమె శుభాకాంక్షలు తెలియచేసారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 16 నెలల్లో కోవూరు నియోజకవర్గంలో 16 విడతలుగా 387 మంది అనారోగ్య బాధితులకు 4 కోట్ల 44 లక్షల సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందచేశామన్నారు. నెల్లూరు పార్లమెంట్ నియోజకర్గ పరిధిలో సిఎంఆర్‌ఎఫ్ ద్వారా 40 మందికి దాదాపు కోటి రూపాయల ఆర్థిక సహాయం అందించామన్నారు. ఆపదలో ఉన్న అనారోగ్య పీడితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఓ వరంలాంటిదన్నారు. ఖరీదైన వైద్య ఖర్చులు భరించలేని పేదలు అనారోగ్యం పాలైతే ఇంటి పెద్దలా ఆదుకుంటున్నారని సిఎం చంద్రబాబు నాయుడుని ఆమె కొనియాడారు. పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అందిస్తున్న మానవతా సహాయానికి కోవూరు ప్రజానీకం తరుపున ఆమె ధన్యవాదాలు తెలియచేసారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలు ఆపదలో వుంటే ఆదుకునే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్ని వాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కొడవలూరు టిడిపి అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, బుచ్చిరెడ్డి పాళెం రూరల్, అర్బన్ మండల అధ్యక్షులు బెజవాడ జగదీష్, గుత్తా శ్రీనివాసరావు, ఇందుకూరుపేట మండల టిడిపి అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, కోవూరు, విడవలూరు మండల టిడిపి అధ్యక్షులు శ్రీహరి రెడ్డి, కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు వీరేంద్ర నాయుడు, జెట్టి మదన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ప్రతికూల పవనాల్లో భారత్ అమెరికా మైత్రి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పొగడ్తల విషయంలో చాలా పొదుపరి. ఒక వ్యక్తిని ఒకసారి మాత్రమే కాకుండా రెండుసార్లు, అందునా నాలుగు రోజుల వ్యవధిలో ఘనంగా ప్రశంసించడం అసాధారణమైన విషయమే. ఈ అరుదైన వైఖరిని ఆయన ఇటీవల చూపారు. మోదీ మెచ్చుకోలుకు అర్హుడైన పెద్ద మనిషి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ జె. ట్రంప్. 'ఇజ్రాయెల్, హమాస్ మధ్య యుద్ధాన్ని ముగింపునకు తీసుకు రావడానికి' ట్రంప్ ఇరవైసూత్రాల 'శాంతి ప్రణాళిక'ను ప్రతిపాదించిన సందర్భంగా ఆయనను మోదీ ఒకటికి రెండుమార్లు మెచ్చుకున్నారు, అభినందించారు. ట్రంప్ ప్రతిపాదించిన 'శాంతి ప్రణాళిక' గురించి సెప్టెంబర్ 30, 2025న మోదీ ఒక ప్రకటనలో ఇలా పేర్కొన్నారు: 'గాజా ఘర్షణను సమాప్తి చేసేందుకు దోహదం చేసే సమగ్ర ప్రణాళిక అది. పాలస్తీనియన్, ఇజ్రాయెలీ ప్రజలకే కాకుండా సమస్త పశ్చిమాసియా ప్రాంతానికి సుదీర్ఘ, సుస్థిర శాంతి, భద్రత, అభివృద్ధిని సమకూర్చే ఆచరణీయ మార్గమది'. మోదీ మరో అసాధారణ చర్య కూడా తీసుకున్నారు. తన ప్రకటనను ఎనిమిది భాషల%-% అరబిక్, చైనీస్, ఇంగ్లీష్, ఫ్రెంచ్, రష్యన్, స్పానిష్‌తో పాటు హిబ్రూ, హిందీలో జారీ చేశారు. అక్టోబర్ 4న మోదీ ఇలా ప్రకటించారు: 'గాజాలో శాంతి స్థాపనకు ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలు నిర్ణయాత్మక పురోగతి సాధించాయి. హర్షామోదాలతో ఆయన నాయకత్వాన్ని స్వాగతిస్తున్నాం'. నేనీ వ్యాసాన్ని రాస్తున్న సమయంలో ట్రంప్ శాంతి ప్రణాళిక మొదటి దశను అమలు పరిచేందుకు హమాస్, ఇజ్రాయెల్ అంగీకరించాయి. హమాస్ తన చెరలో ఉన్న ఇజ్రాయెలీ బందీలను విడుదల చేస్తుంది, ఇజ్రాయెల్ కాల్పుల విరమణ పాటిస్తుంది. అయితే ఇవి ఎప్పటి నుంచి అమలవుతాయన్న విషయం తెలియదు, బహుశా, త్వరలోనే కావచ్చు. ఎట్టకేలకు శాంతి వీచికలు వీస్తున్నందుకు గాజాలోనూ, ఇజ్రాయెల్లోను ప్రజలు వీధుల్లోకి వచ్చి పండుగ చేసుకొంటున్నారు. హమాస్ ఇప్పటికీ ఆ శాంతి ప్రణాళికలోని అనేక అంశాలను అంగీకరించలేదు. ముఖ్యంగా గాజాపై తన నియంత్రణ అధికారాలను ఒక బాహ్య అధికార సంస్థకు అప్పగించేందుకు హమాస్ సుముఖత చూపడం లేదు. జనవరి 20, 2025న అమెరికా అధ్యక్ష పదవీ బాధ్యతలు చేపట్టిననాటి నుంచీ ట్రంప్ మహాశయుడు భారత్‌ను అగౌరవపరుస్తున్నారు, అవమానిస్తున్నారు. భారత్ ప్రయోజనాలను దెబ్బతీసే, భారతీయుల శ్రేయస్సుకు హానికలిగించే నిర్ణయాలే తీసుకుంటున్నారు. అయినప్పటికీ ట్రంప్‌ను ఘనంగా పొగిడేందుకు, ఆయనను ప్రసన్నుడిని చేసుకునేందుకు ప్రధాని మోదీ ఎందుకు అంతగా ఆరాటపడుతున్నారు? ట్రంప్ మొదటి పర్యాయం అధ్యక్షుడుగా ఉన్న కాలం (2017-21)లో భారత్ (ఇంకా కొన్ని ఇతర దేశాల)పై భారీ సుంకాలు విధించారు. ఉక్కుపై 25 శాతం, అల్యూమినియంపై 10 శాతం సుంకాలు విధించారు. భారత్‌కు జీఎస్‌పీ ప్రయోజనాలను రద్దు చేశారు. భారతీయులు వినియోగించుకుంటున్న వివిధ రకాల వీసాలు, ముఖ్యంగా హెచ్-1బిని నిలిపివేశారు. అయినప్పటికీ సెప్టెంబర్ 22, 2019న టెక్సాస్‌లోని హ్యూస్టన్‌లో ట్రంప్‌కు మద్దతుగా 'అబ్కీ బార్, ట్రంప్ సర్కార్' అనే ఒక అప్రతిష్ఠాకర ప్రకటనను మోదీ చేశారు. ఈ ఏడాది జనవరిలో రెండో పర్యాయం అధ్యక్ష పదవీ బాధ్యతలు చేపట్టిన ట్రంప్ దరిమిలా గత తొమ్మిది నెలల్లో భారత్ (బ్రెజిల్ పైన కూడా)పై పెద్ద ఎత్తున సుంకాలు విధించారు. తద్వారా అమెరికాకు భారత్ నుంచి ఉక్కు, అల్యూమినియం, జౌళి ఉత్పత్తులు, ముత్యాలు, బంగారు ఆభరణాలు, సముద్ర ఆహారోత్పత్తులు, ఔషధాలు, పాదరక్షలు, ఫర్నీచర్, కార్లు, ఆట వస్తువులు మొదలైన వాటి ఎగుమతులను దాదాపుగా నిలిపివేశారు. రష్యా నుంచి పెట్రోలియం ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా ఉక్రెయిన్‌కు వ్యతిరేకంగా యుద్ధాన్ని కొనసాగించేందుకు రష్యాకు భారత్ నిధులు సమకూరుస్తోందని ట్రంప్ ఆరోపించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నదనే ఆక్షేపణతో భారత్‌పై మరో 25 శాతం అదనపు సుంకాలు విధించారు. ఆయన సన్నిహితుడు సెనేటర్ లిండ్సే గ్రాహమ్ అయితే భారత్‌ను తీవ్ర కష్టనష్టాలకు గురి చేస్తామని హెచ్చరించారు. 'రష్యా నుంచి చమురు కొనుగోలును కొనసాగిస్తే మీ ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేస్తా'మని కూడా ఆయన తీవ్రంగా అన్నారు. భారత్‌ను 'టారిఫ్ కింగ్' అని ట్రంప్ దుయ్యబట్టారు. ఆయన వాణిజ్య సలహాదారు పీటర్ నవార్రో అయితే మరింత ఘోరంగా మాట్లాడారు. భారత్-రష్యా సంబంధాలను తీవ్రంగా విమర్శిస్తూ ఆ రెండు దేశాలూ 'మృత ఆర్థిక వ్యవస్థలు' అని ట్రంప్ వెటకారం చేశారు. హెచ్ 1-బి వీసాలకు దరఖాస్తు చేసేవారు లక్ష డాలర్ల ఫీజు చెల్లించాలని ఉత్తర్వు జారీ చేసారు. విద్యార్థి, కుటుంబ సభ్యుల వీసాల నియమ నిబంధనలను మరింత కఠినతరం చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి%-%మే నెలల మధ్య 1000 మందికి పైగా భారతీయులను 'చట్టవిరుద్ధ వలసకారులు' అనే ఆరోపణతో అరెస్ట్ చేసి వారి చేతులకు సంకెళ్లు, కాళ్లకు గొలుసులు కట్టి సైనిక విమానంలో భారత్‌కు తరలించారు. పహల్గాం ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్ ప్రమేయమున్నదని తెలిసి కూడా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆ దేశానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. అమెరికా మద్దతుతో పాకిస్థాన్ ఐఎమ్ఎఫ్ నుంచి 100 కోట్ల డాలర్లు, ఏడీబీ నుంచి 80 కోట్ల డాలర్లు, ప్రపంచ బ్యాంక్ నుంచి 400 కోట్ల డాలర్ల ఆర్థిక సహాయాన్ని పొందింది. పాక్‌కు ఈ ఆర్థిక వితరణను భారత్ వ్యతిరేకించినప్పటికీ అమెరికా పట్టించుకోలేదు. పహల్గాం తరువాత భారత్-పాకిస్థాన్‌ల మధ్య యుద్ధం ముగిసేందుకు తాను మధ్యవర్తిత్వం చేశానని ట్రంప్ ప్రకటించారు. ఇందులో ఆవగింజంత సత్యం కూడా లేదని భారత్ ఎంతగా ఖండించినప్పటికీ ట్రంప్ ఆ వాదనను పదే పదే పునరుద్ఘాటిస్తున్నారు.

# సమాజ రుగ్మతలపై బాలికలు ధైర్యం వహించాలి




**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** బాలికలపై సమాజంలో వెలుగు చూస్తున్న రుగ్మతలు రూపుమాపేందుకు బాలికలు ధైర్యంగా ముందడుగు వెయ్యాలని పలువురు పిలుపునిచ్చారు. మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి ఆదేశాల మేరకు స్థానిక పెద్దాపురం పట్టణంలోని పద్మనాభ కాలనీలోని డేన్నీస్ బచ్చు గవర్నమెంట్ బాలికల ఉన్నత పాఠశాలలో ఐసిడి యస్ పెద్దాపురం ప్రాజెక్ట్ విద్యా శాఖ మరియు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఆధ్వర్యంలో స్కూల్ ప్రధానో పాధ్యాయులు బి జె రవీంద్ర అధ్యక్షతన అంతర్జాతీ య బాలికా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఐసిడియస్ ప్రాజెక్ట్ అధికారిణి జి ఉష, సబ్ ఇన్స్పెక్టర్ వై.మౌనిక విచ్చేసినారు. ఈ కార్యక్ర మంలో పెద్దాపురం ఐసిడియస్ ప్రాజెక్ట్ అధికారిణి జి ఉష మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం అంతర్జాతీ య బాలికా దినోత్సవం అక్టోబర్ 11న నిర్వహిం చడం జరుగుతుంది. ప్రతీ సంవత్సరం ఒక అం శంపై అవగాహన కల్పించడం, ఈ సంవత్సరం "బాలికగా నాతోనే మార్పు - రండి ముందుకు" అనే అంశంపై అవగాహన కల్పించడం జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు, విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస, బలవం తపు బాల్య వివాహంపై, వివక్షతపై అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను, బాల్యవివాహాలు వల్ల జరిగే అనర్ధాలను నివారించి, వారి హక్కులను తెలియజేసేందుకు ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ప్రకటించింది అన్నారు. అమెరికన్ పౌర హక్కుల కార్యకర్త ఎలానార్ రూజ్వేల్ట్ పుట్టిన రోజైన అక్టోబర్ 11 న అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా ఐక్య రాజ్యసమితి గుర్తించింది అని తెలియజేసారు. 2012 సంవత్సరం అక్టోబర్ 11న తొలిసారిగా ఈ దినోత్సవంను జరపడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ వై మౌనిక మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కి ఒక లక్ష్యం ఉండాలని, విద్యార్థి లక్ష్యం వైపు తప్ప వ్యామోహాల వైపు మరలకూడదని తెలియజేసారు. బాలికలు విద్యార్థి దశ నుంచి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు, బాలికను రక్షిద్దాం... బాలికను చదివిద్దాం అనే విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తించుకోవాలని చెప్పారు. ముఖ్యంగా తల్లిదండ్రులు బాలలపై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. అదేవిధంగా బాలలు క్రమశిక్షణతో విద్యను అభ్య సించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఎవరైనా ఆకతాయిలు బాలలను ప్రేమ పేరుతో వేధించిన లేదా లైంగిక వేధింపులకు గురి చేసిన బాల్య వివాహాలు ఎక్కడైనా జరుగుతున్నట్టు సమాచారం తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా పోలీసు 112 కి ఫోన్ చేసి సమాచారం అదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి శ్రీనివాసరావు మాట్లాడుతూ బాల్య వివాహం అంటే అమ్మాయికి 18 సంవత్సరాలు నిండకుండా బాల్య వివాహం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోక్సో చట్టం ప్రకారం అబ్బాయి మీద చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సురక్షిత మైన స్పర్శ మరియు అసురక్షిత మైన స్పర్శ గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఐసిడి యస్ సూపర్‌వైజర్లు చంద్రకళ, మంగ, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి శ్రీనివాసరావు, క్రాఫ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి బి లక్ష్మి, అంగన్వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# 'స్కిల్ డెవలప్మెంట్' అధికారులు తీరుపై ఎంపీ ఆగ్రహం

## - నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక

**కాకినాడ, (రాజధాని వార్తలు):** నిరుద్యోగ యువతీ, యువకులకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్కిల్ డెవలప్మెంట్ స్కీం పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ లక్ష్యాన్ని నీరుగారుస్తున్నారని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ షాన్మోహన్ నేతృత్వంలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ కోఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశంలో శాఖల వారీగా జరిగిన చర్చలో భాగంగా జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ ప్రగ తిపై వాడి వేడి చర్చి జరిగింది. ఇందులో భాగంగా ఈ పథకం ద్వారా ఎంతమంది నిరుద్యోగులు శిక్షణ పొందారు, ఎంతమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రశ్నించగా సంబంధిత అధికారులు పొంతనలేని సమాచారం ఇవ్వడంతో ఎంపీ ఉదయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో 7 స్కిల్ హబ్ సెంటర్ల ద్వారా 2023-24 లో 886 మంది శిక్షణ పొందితే 396 మందికి, 2024-25లో 631 మంది శిక్షణ పొందితే కేవలం 201 మంది మాత్రమే ఉపాధి అవకాశాలు కల్పించడంపై అసహనం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు




ఈ స్కీమ్ ద్వారా కోట్లాది రూపాయలకు ఖర్చు చేస్తుంటే అధికారులు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని, స్కిల్ డెవల ప్మెంట్ సంస్థ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను సైతం ప్రజా ప్రతినిధులకు చెప్పకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇకనైనా సంబంధిత అధికా రులు పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ హెచ్చరిం చారు. అలాగే కాకినాడ జిల్లాలో ఉన్న షిప్ బిల్డింగ్ యూనిట్, ఆయిల్ కంపెనీలు, ఇతర కర్మాగారాలను అధికారులు సందర్శించి ఏఏ రంగాల్లో ఉపాధి అవకాశాలు ఉన్నాయో స్టడీ చేసి ఆ దిశగా నిరుద్యో గులకు నైపుణ్య శిక్షణ ఇస్తే ఉపాధి అవకాశాలు సులభంగా పొందే అవకాశం ఉంటుందని ఆ దిశగా అధికారులు ప్రయత్నాలు చేయాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ సూచించారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ: కురసాల కన్నబాబు




**కాకినాడ, (రాజధాని వార్తలు):** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'కోటి సంతకాల సేకరణ ఉద్యమం' రాష్ట్రవ్యాప్తంగా వేగంగా కొనసాగుతోంది. ఈ ఉద్యమం పోస్టర్‌ను ఉత్తరాంధ్ర జిల్లాల వైఎస్ఆర్‌సిపి కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలలన్నీ ప్రైవేటు చేతుల్లోకి అప్ప గించాలనే దురుద్దేశంతో చంద్రబాబు ముందుకెళుతున్నాడన్నారు. పేద విద్యార్థులకు వైద్య విద్య అందుబాటులో ఉండకూడదనే ఆలోచన అతనిదే అని కన్నబాబు విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 17 కొత్త మెడికల్ కళాశాలలు ప్రారంభించి, వాటిలో ఐదు కళాశా లల్లో అడ్మిషన్లు పూర్తిచేయడం ఆరోగ్యరంగ చరిత్రలో ఓ మైలురాయి అని అన్నారు. జగన్ పాలనలో పేద పిల్లలు కూడా డాక్టర్ కావాలనే కలను నిజం చేసుకు న్నారని పేర్కొన్నారు. జగన్ పేదల పక్షాన నిలిచా రన్నారు. చంద్రబాబు మాత్రం కార్పొరేట్ సంస్థల పక్షాన ఉన్నారని, ప్రజలు ఇప్పుడు ఎవరి పక్షాన నిలవాలో బాగా తెలుసుకున్నారన్నారు. సంతకాల సేకరణ - ప్రజా ఉద్యమం అని కురసాల కన్నబాబు తెలిపారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ జగన్ ప్రారంభించిన కోటి సంతకాల సేకరణ ఉద్యమం ప్రజా మద్దతు పొందుతోందన్నారు. రచ్చబండ కార్యక్రమాల ద్వారా గ్రామాగ్రామాన ప్రజల్లో అవగాహన పెంచుతాం అని చెప్పారు. మేధావులు, ఉపాధ్యాయులు, విద్యార్థి సంఘాలు, తటస్థ వర్గాలు ఈ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ కళాశాలల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించడం ఇప్పుడు మన బాధ్యతని పిలుపునిచ్చారు. జగన్ పర్యటనలో పోలీసులు ప్రవర్తించిన తీరు బ్రిటిష్ పాలనను మించిపోయిందని వ్యాఖ్యానించారు. జగన్ పర్యటనను అడ్డుకోవడానికి ఎంత ప్రయత్నించినా ప్రజలు ప్రభంజనంలా తరలివచ్చారన్నారు. గిరిజన విద్యార్థులు మలమూ త్రాలతో కలిసిన నీరు తాగిన పరిస్థితి చంద్రబాబు పాలనలోనే ఏర్పడిందన్నారు. త్రాగునీరు ఇవ్వలేని వాడు విజన్ 2027 అంటున్నాడని వ్యంగ్యంగా అన్నారు. క్వాంటమ్ వ్యాలీ అంటూ కాలయాపన చేస్తున్నాడని, పేదల కష్టాలపై మాత్రం మౌనంగా ఉన్నాడని విమర్శించారు. పాడేరులో మెడికల్ కళాశాల నిర్మించాలనే ఆలోచన 15 ఏళ్లపాటు సీఎంగా ఉన్న చంద్రబాబుకు రాలేదు. జగన్ ఆ కలను నిజం చేశారని కన్నబాబు పేర్కొన్నారు. చంద్రబాబుకి అమ్మేయడం, దోచుకోవడమే తెలు సని, మేము వస్తే రూ.99 కి వాటర్ బాటిల్ ఇస్తామని చెప్పిన వాడు, ఇప్పుడు 99 పైసలకు ఎకరం భూమి ఇస్తున్నాడని ఎద్దేవా చేశారు. వైఎస్ జగన్ ఒక మాజీ ముఖ్యమంత్రి, ప్రజా నాయకుడు. ఆయన పర్యటనలో పోలీసులు కూటమి నేతల్లా ప్రవర్తించడం అసంబద్ధం," అన్నారు. 2029లో వైఎస్ జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని పోలీసులు గుర్తుంచుకోవాలని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన నిలిచిన వైఎస్ జగన్ తీసుకొచ్చిన ప్రభుత్వ విద్యా విధానం, ఆరోగ్య పథకాలను రద్దు చేయాలనే ప్రయత్నాన్ని ప్రజలే అడ్డుకుంటారన్నారు. ప్రజల ఆశలు అమ్మే పాలన కాదు, ఆశలు నెరవేర్చే పాలన కావాలని కురసాల కన్నబాబు స్పష్టం చేశారు.

# రిలయన్స్ ధీరుభాయ్ అంబానీ క్విజ్ పోటీలు



**అమలాపురం, (రాజధాని వార్తలు):** విద్యార్థినీ విద్యార్థులలో నిమిడీకృతమై ఉన్న ప్రతిభ, నైపుణ్యాలను ప్రదర్శించు కునేందుకు రిలయన్స్ ధీరుబాయ్ అంబానీ క్విజ్ పోటీల ద్వారా చక్కని వేదికను కల్పిస్తున్నట్లు రిలయన్స్ సి ఎస్ ఆర్ హెడ్ పి సుబ్రహ్మణ్యం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో రాజమహేంద్రవరం, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. డిసెంబర్ 3వ తేదీ బుధవారం స్థానిక అంబేద్కర్ భవన్‌నందు ధీరు భాయ్ అంబానీ క్విజ్ 2025 పోటీలు నిర్వహించేందుకు సన్నాహక ఏర్పాట్లు చేస్తున్నట్లు సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ పోటీలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 8, 9, 10 తరగతిలో విద్యార్థినీ విద్యార్థులతో నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు సంబంధించి క్విజ్ పోటీలు విడివిడిగా నిర్వహిస్తారని, ఆకర్షణీయమైన ఆధునిక లేప్టాప్ వంటి బహుమతులను అందించడం జరుగుతుందన్నారు. ఇద్దరు విద్యార్థులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేస్తారని, ప్రతి పాఠశాల నుండి రెండు టీములు ఎంపిక చేసేందుకు అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ కేంద్రానికి రాను పోను ప్రయాణ చార్జీలను చెల్లించడం జరుగుతుందన్నారు. క్విజ్ పోటీల పట్ల ఆసక్తి ఉండి పాల్గొనదలచినవారు నవంబర్ 30 లోగా కార్యాలయ పని దినాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల మధ్య తమ తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. పేర్ల నమోదు కొరకు 0884 3577222, 6302223156లలో సంప్రదించాలన్నారు. జనరల్ నాలెడ్జ్ ప్రపంచ, భారత దేశ చరిత్ర కరెంట్ అఫైర్స్ క్లాస్ రూమ్ కరికులం (తరగతి పరిజ్ఞానం) అంశాలపై క్విజ్ ప్రశ్నావళి ఉంటుందన్నారు. ధీరుభాయ్ అంబానీ జన్మదినం పురస్కరించుకుని ఈ వేడుకలు సుమారుగా గత 10 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నట్లు సుబ్రహ్మణ్యం తెలిపారు.

# భీమేశ్వరుని 199 రోజుల ఆదాయం రూ. 19.96 లక్షలు



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** పంచారామ క్షేత్రం అయిన సామర్లకోట శ్రీ కుమార రామ భీమేశ్వరాల హుండీల ఆదాయం రూ. 19,96,390 వచ్చింది. మార్చి 21 నుంచి అక్టో బర్ 9వ తేదీ వరకు 199 రోజులకు గాను హుండీల ఆదాయాన్ని శుక్రవారం లెక్కించారు. దేవాదాయ శాఖ తనిఖీ అధికారి ఫణి కుమార్, ఆధ్వర్యంలో ఆదాయ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కంటే జగదీష్ మోహన్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరగగా 19,96,390 నగదు రూప ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్యనిర్వాహణాధికారి బళ్ళ నీలకంఠం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు చీమలకొండ వీరభద్ర ప్రసాదరావు, తాతపూడి సత్య అరుణ వంశీ, గొల్తి సత్యనారాయణ, తాతపూడి పవన్ కుమార్, కంచర్ల సుష్మ మోహిని, మందపల్లి భాను వెంకట పద్మ, బాడితి మాని లక్ష్మి, దేవస్థానం అర్చకులు, భక్తులు, పుర ప్రజలు, భక్త మండలీల మహిళలు, శ్రీ లక్ష్మి నారాయణ సేవా సంఘం, భక్తులు పాల్గొని సేవలనందించారు.

# మళ్లీ అదే తప్పు చేస్తున్న శ్రీ లీల.. టెన్షన్‌లో ఫ్యాన్స్!



శ్రీ లీల.. టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో యంగ్ హీరోయిన్‌గా పేరు సొంతం చేసుకున్న ఈమె.. ఇప్పుడు భాషతో సంబంధం లేకుండా వరుస అవకాశాలు అందుకుంటూ బిజీగా మారిపోయింది. వరుస అవకాశాలు అయితే వస్తున్నాయి కానీ సక్సెస్ రేట్ మాత్రం నిల్ అని చెప్పడంలో సందేహం లేదు. సాధారణంగా ఒకసారి దెబ్బతిన్న తర్వాత మరొకసారి కచ్చితంగా ఎవరైనా సరే కళ్ళు తెరుచుకుంటారు. కానీ శ్రీ లీలా మాత్రం మళ్లీ అదే తప్పు చేస్తూ అభిమానులను టెన్షన్లో పెట్టేసింది. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం. కే రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షణలో పెళ్లి సందడి అనే సినిమాతో హీరోయిన్గా తెలుగు తెరకు పరిచయమైంది శ్రీ లీల.. ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలోనే ధమాకా సినిమాతో బ్లాక్ మాస్టర్ విజయాన్ని అందుకొని.. స్టార్ హీరోయిన్గా పేరు సొంతం చేసుకుంది. ఎంత వేగంగా అయితే స్టార్ స్టేటస్ లభించిందో.. అంతే స్పీడుగా బ్యాక్ టు బ్యాక్ డిజాస్టర్ సినిమాలు ఆమె ఖాతాలో పడ్డాయి. దీంతో శ్రీ లీల స్టోరీ సెలక్షన్ మీద, ఆమె యాక్టింగ్ మీద, క్యారెక్టర్ మీద పలు రకాల సెటైర్లు కూడా వినిపించాయి. ధమాకా సినిమాతో భారీ విజయాన్ని అందుకున్న ఈమెకు వరుసగా అవకాశాలు తలుపుతట్టాయి.

అలా రామ్ పోతినేని తో స్కంద, బాలకృష్ణ హీరోగా నటించిన భగవంతు కేసరి సినిమాలో బాలయ్యకు కూతురుగా, మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్‌తో ఆదికేశవ, నితిన్‌తో ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్, రాబిన్ హుడ్, మహేష్ బాబుతో గుంటూరు కారం, గాలి కిరీటి రెడ్డితో జూనియర్ ఇలా దాదాపు బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఇందులో భగవంత్ కేసరి, గుంటూరు కారం సినిమాలు మంచి విజయాన్ని అందు కున్నా.. ఈమె కెరియర్‌కి పెద్దగా ఇంపాక్ట్ చూపించలేదు. చివరిగా వచ్చిన జూనియర్ సినిమాతో నైనా సక్సెస్ అందుకుం టుంది అని అభిమానులు ఎంతగానో ఎదురు చూశారు. ఇందులో 'వైరల్ వయ్యారి' పాట ఈమె నటనను ఊహించని రేంజ్‌కు తీసుకెళ్లింది. కానీ ఈ సినిమా కూడా పెద్దగా ఈమెకు వర్కౌట్ కాలేదు. పైగా పుష్ప 2 లో స్పెషల్ సాంగ్ చేసింది. ఇప్పుడేమో రవితేజతో మాస్ జాతర అంటూ ప్రేక్షకుల ముందుకు వస్తోంది. కానీ ఈ సినిమా హడావిడి కూడా పెద్దగా కనిపించడం లేదు. పైగా హిందీలో ఆషికీ 3 అంటూ అక్కడి ప్రేక్షకులను పలకరించడానికి వెళ్లిన ఈమె.. మొదట్లోనే ఎఫైర్ రూమర్స్ ఎదుర్కొంది. దీనికి తోడు ఆషికి 3పై కూడా అక్కడ పెద్దగా అంచనాలు ఉన్నట్టు కనిపించడం లేదు. ఇలాంటి సమయంలో ఇప్పుడు మళ్లీ తమిళంలో శివ కార్తికే యన్‌తో పరాశక్తి సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అంతేకాదు ఈ సినిమా తర్వాత మళ్లీ శివ కార్తికేయన్ హీరోగా సిబి చక్రవర్తి దర్శకత్వంలో నటించబోయే సినిమాలో కూడా చేయబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అసలే మదరాసి సినిమాతో డిజాస్టర్‌ను మూటగట్టుకున్న శివ కార్తికేయన్.. ఇప్పుడు పరాశక్తితో రాబోతున్నారు. కనీసం ఈ సినిమా అయినా ఈమె కెరియర్‌కు సక్సెస్ అందిస్తుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకప్పుడు కథలను సరిగ్గా ఎంచుకోక వరుసగా డిజాస్టర్‌లను మూటగట్టుకున్న శ్రీ లీల.. ఇప్పుడు మళ్లీ అదే దారిలోనే వరుసగా బ్యాక్ టు బ్యాక్ సినిమాలను ప్రకటిస్తోంది. కనీసం ఇప్పటికైనా మంచి సబ్జెక్టును ఎంచుకుందా.. లేక మొదట్లోలాగే వరుస ఆఫర్లను అందుకొని డిజాస్టర్‌లను మూటగట్టుకుంటుందా అనే విషయం తెలియాలి అంటే ఈ సినిమాలు తెరకెక్కే వరకు ఎదురు చూడాల్సిందే. మరి ఇప్పటికైనా అమ్మడు కాస్త ఆచితూచి అడుగు వేస్తే.. కెరియర్ ఉంటుందని.. లేకపోతే తిప్పలు తప్పవని అభిమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు. మరి శ్రీలీల నిర్ణయం ఎలా ఉందో తెలియాలి అంటే ఈ సినిమాలో ఫలితాలు తెలియాల్సిందే.

# ఆ మూవీతో అబ్బవరం నెక్స్ట్ లెవెల్‌కు?



అసలేమాత్రం బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలోకి వచ్చి హీరోగా సెలబ్రిటీ హోదా దక్కించుకున్న కిరణ్ అబ్బవరం సినిమా సినిమాతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటున్నారు. కిరణ్ చేసిన మొదటి రెండు సినిమాలూ సక్సెస్ అవడంతో అతనికి అవకాశాలు బాగానే వచ్చాయి. అయితే వచ్చిన అవకాశాలను ఎందుకు వదులుకోవడమని ప్రతీ ఛాన్స్ ను అందుకుని సినిమాలు చేయడంతో తన కెరీర్ కు కొంచెం మైనస్ అయింది. మధ్యలో కొన్ని సినిమాల ఫ్లాపులతో ఇబ్బంది పడ్డ కిరణ్ అబ్బవరం, తర్వాత క లాంటి కాన్సెప్ట్ బేస్డ్ మూవీని తీసి ఆ మూవీతో బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా మళ్లీ ఫామ్‌లోకి వచ్చారు. ఆ ఫామ్‌ను నిలబెట్టుకోవాలని ప్రయత్నిస్తున్న కిరణ్, ఇప్పుడు కెర్యాంప్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. అక్టోబర్ 18న ఈ మూవీ దీపావళి సందర్భంగా రిలీజ్ కానుంది. కెర్యాంప్ ప్రమోషన్స్‌లో యాక్టివ్‌గా పాల్గొంటూ.. కెర్యాంప్ మూవీ ప్రమోషన్స్‌లో యాక్టివ్‌గా పాల్గొంటూ సినిమాపై హైప్ పెంచే ప్రయత్నం చేస్తున్న కిరణ్, రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలను వెల్లడించారు. గత కొన్నాళ్లుగా తన తర్వాతి సినిమాపై వినిపిస్తున్న వార్తలపై కిరణ్ క్లారిటీ ఇచ్చారు. కిరణ్ అబ్బవరం సినిమాకు సౌత్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ సంగీతం అందిస్తున్నారనేదే ఆ వార్త. ఈ విషయమై కిరణ్‌ను అడగ్గా, తన కొత్త ప్రాజెక్టుకు అనిరుధ్ సంగీతం అందించనున్నారని, ఆ సినిమా చాలా భారీ స్కేల్‌లో తెరకెక్కనుందని, తమిళ డైరెక్టర్ ఆ సినిమాకు దర్శకత్వం వహించనున్నారని, ఆ ప్రాజెక్టు కోసం అన్నీ రెడీగా ఉన్నాయని, ఇంతకంటే తాను ఇప్పుడేమీ చెప్పలేనని, ప్రొడక్షన్ టీమ్ నుంచి త్వరలోనే అనౌన్స్‌మెంట్ రానుందని కిరణ్ చెప్పారు. అనిరుధ్ కు పాన్ ఇండియా స్థాయిలో ఎంత క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పే పన్లేదు. తన ఎనర్జిటిక్ ట్యూన్స్, ఎలక్ట్రిఫైయింగ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తో సినిమాను నెక్ట్స్ లెవెల్‌కు తీసుకెళ్లే అనిరుధ్, కిరణ్ సినిమాకు వర్క్ చేయనుండటం నిజంగా చాలా పెద్ద విషయమే. ఈ అంశం కిరణ్ కెరీర్‌కు బాగా ఉపయోగపడే అవకాశముందని, సాధారణ వ్యక్తిగా ఇండస్ట్రీకి వచ్చి, ఇప్పుడు అనిరుధ్‌లాంటి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్‌తో వర్క్ చేసే రేంజ్‌కి వెళ్లడమంటే మామూలు మాటలు కాదని కొందరు కామెంట్స్ చేస్తుంటే, ఆ సినిమా తర్వాత కిరణ్ నెక్ట్స్ లెవెల్‌కు వెళ్లబోతున్నారని మరికొందరు నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. అంతే కాకుండా తమిళంలో తెలుగు సినిమాలను పెద్దగా ఆదరించరనే విషయానికి కూడా కిరణ్ ఆ ప్రాజెక్టుతో ఫుల్ స్టాప్ పెట్టే ఛాన్సుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# మిత్ర మండలిలో కామెడీనే కాదు, ఆ యాంగిల్ కూడా!




టాలీవుడ్‌లో ఒక పూర్తి స్థాయి కామెడీ ఎంటర్టైనర్ వచ్చి చాలా రోజులవుతుంది. దీంతో తెలుగు ప్రేక్షకులు ఈ జానర్‌లో సినిమా ఎప్పుడొస్తుందా అని ఎంతో ఎగ్జైటింగ్‌గా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు మిత్ర మండలి అనే సినిమా రాబోతుంది. మిత్ర మండలి ట్రైలర్ చేస్తుంటే ప్రేక్షకుల కామెడీ ఆకలిని తీర్చేలానే కనిపిస్తుంది. ఈ దీపావళికి మిత్ర మండలి రిలీజ్ కాబోతుంది. అక్టోబర్ 16న మిత్రమండలి ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రియదర్శి, నిహారిక, మ్యాడ్ ఫేమ్ విష్ణు ఓయి, సత్య, వెన్నెల కిషోర్, రాగ్ మయూర్ ప్రధాన పాత్రల్లో నటించిన మిత్ర మండలి సినిమాకు విజయేందర్ దర్శకత్వం వహించారు. బన్నీ వాస్ సమర్పణలో తెరకెక్కిన ఈ మూవీ నుంచి ఇప్పటివరకు రిలీజ్ చేసిన పాటలు, టీజర్, ట్రైలర్ అన్నీ ఆడియన్స్ నుంచి అశేష స్పందన తెచ్చుకున్నాయి. రిలీజ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రమోషన్స్‌ను వేగవంతం చేయడంతో పాటూ తాజాగా సినిమాను సెన్సార్‌కు పంపగా, సెన్సార్ బోర్డు నుంచి మిత్ర మండలి యు/ఎ సర్టిఫికేట్‌ను అందుకుంది. అంతేకాదు, మిత్ర మండలిని చూసిన సెన్సార్ మెంబర్స్ ఈ సినిమా ఆద్యంతం ఆకట్టుకునేలా ఉందని, సమాజంలోని వ్యవస్థల మీద సెన్సిటివ్‌గానే విమర్శించారని చిత్ర యూనిట్‌ను ప్రశంసించినట్టు తెలుస్తోంది.

మిత్ర మండలి మూవీని కామెడీ యాంగిల్‌లో చూపి స్తూనే మంచి సెటైరికల్ సినిమాగా తెరకెక్కించారని సెన్సార్ సభ్యులు చిత్ర యూనిట్‌ను మెచ్చుకున్నారని, ఈ సినిమా అన్ని వర్గాల ఆడియన్స్ చూసే విధంగా ఉందని చెప్పారని టాక్. బీవీ వర్క్స్ బ్యానర్‌లో బన్నీ వాసు నిర్మించిన ఈ సినిమా ప్రమోషన్స్ ను కూడా మేకర్స్ డిఫరెంట్‌గా చేస్తున్నారు. ఈ దీపావళికి మిత్ర మండలితో పాటూ కె ర్యాంప్, తెలుసు కదా, వృషభ సినిమాలు కూడా రానుండగా, వాటిలో ఏ సినిమా దీపావళి విజేతగా నిలుస్తుందో చూడాలి.

# 2025 రికార్డు పవన్‌దా, బాలయ్యదా?





ఒకప్పుడు ఇండస్ట్రీ రికార్డుల వేటలో ముందుండేవాడు పవన్ కళ్యాణ్. ఖుషి, గబ్బర్ సింగ్, అత్తారింటికి దారేది చిత్రాలు వసూళ్ల మోత మోగించాయి. చివరగా 2013లో 'అత్తారింటికి దారేది'తో అప్పటిదాకా ఉన్న ఇండస్ట్రీ హిట్ రికార్డును పవన్ బద్దలు కొట్టాడు. ఐతే తర్వాత ఆయనకు సినిమాల మీద ఫోకస్ తగ్గిపోయింది. రాజకీయాల్లో బిజీ అయి మొక్కుబడిగా సినిమాలు చేశాడు. అదే సమయంలో 'బాహుబలి' తర్వాత తెలుగు సినిమా రేంజ్ మారిపోయింది. మిగతా ప్రభాస్, అల్లు అర్జున్, జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్‌లాంటి తర్వాతి తరం హీరోలు ఆయన్ని దాటి ముందుకు వెళ్లిపోయారు. పాన్ ఇండియా స్థాయిలో ఫాలోయింగ్, మార్కెట్ సంపాదించారు. ఇప్పుడు పవన్ రికార్డుల్లో పోటీ పడే స్థాయిలో లేడన్నది వాస్తవం. ఆయన సినిమాలకే పరిమితమై, తన పొటెన్షియాలిటీకి తగ్గట్లుగా సినిమాలు చేస్తూ ఉంటే వేరే విషయం. కానీ పవన్ ఆ స్థితిలో లేడు. అసలు పవన్ ఇకపై సినిమాలు చేయడమే కష్టంగా కనిపిస్తోంది. ఐతే కెరీర్ చివరి దశలో 'ఓజీ'తో అభిమానులను మురిపించాడు పవన్. ఈ సినిమా ఫ్యాన్ మూమెంట్స్, ఎలివేషన్లతో అభిమానులను ఉర్రూతలూగించడమే కాక.. కలెక్షన్ల పరంగా వారు తలెత్తుకునేలా చేసింది. పవన్ కెరీర్లో ఇదే తొలి రూ.100 కోట్ల షేర్ మూవీ కావడం విశేషం. ఆల్రెడీ రూ.150 కోట్ల షేర్ మార్కును కూడా దాటేసింది. గ్రాస్ వసూళ్లలో పవన్ తొలిసారి రూ.300 క్లబ్బును కూడా అందుకున్నాడు. ప్రస్తుతానికి ఈ ఏడాదికి 'ఓజీ'నే ఇండస్ట్రీ హిట్. సంక్రాంతికి వెంకీ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం' రూ.300 కోట్లతో నెలకొల్పిన రికార్డును 'ఓజీ' బద్దలు కొట్టింది. కాబట్టి పవన్ ఓవరాల్ రికార్డులను బద్దలు కొట్టకపోయినా.. 2025కి హైయెస్ట్ గ్రాసర్ రికార్డును ఖాతాలో వేసుకున్నాడు. కానీ ఈ రికార్డు పవన్ పేరిటే ఉంటుందా లేదా అన్నది బాలయ్య చేతుల్లో ఉంది. ఆయన కొత్త సినిమా 'అఖండ-2' డిసెంబరు 5న రిలీజ్ కానుంది.

ఈ ఏడాది మిగిలిన రెండున్నర నెలల్లో రాబోయే ఏకైకా భారీ చిత్రం అదే. పాన్ ఇండియా స్థాయిలో పెద్ద స్థాయిలో సినిమాను రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమా అంచనాలకు తగ్గట్లు ఉండి, పాన్ ఇండియా స్థాయిలోనూ ప్రభావం చూపిస్తే 'ఓజీ' కలెక్షన్లను అధిగమించే అవకాశ ముంది. బాలయ్య 2025 హైయెస్ట్ గ్రాసర్ రికార్డును చేజిక్కం చుకుంటాడు. లేదంటే అది పవన్ పేరిటే ఉంటుంది.

# జీఎస్టీ తగ్గింపు ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

## - జీఎస్టీ తగ్గింపును లాభాలుగా మలిచేందుకు కంపెనీలు ప్రయత్నాలు - ఎమ్మార్పీ ధరలను పెంచే ఆలోచనలో వ్యాపార వర్గాలు

**కొత్తపేట, (రాజధాని వార్తలు):** ప్రజలకు మేలు చేసేందుకు గాను ఇటీవల ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపును అమలు చేసిందని ప్రభుత్వానికి ఆదాయం తగ్గుతున్నప్పటికీ ఇది ప్రజలకు ఎంతో గాను మేలు చేస్తుందని భావించి జీఎస్టీ తగ్గింపును కూటమి ప్రభుత్వం అమలు చేసిందని టిడిపి నాయకులు తెలియజేశారు. జీఎస్టీ తగ్గింపును ప్రజలకు అవగాహన కల్పిస్తూ జీఎస్టీ అమలపై షాపులు వద్దకు వెళ్లి పర్యవేక్షిస్తున్నారు. జిఎస్టి అమలపై కూటమి నాయకులు మాట్లాడుతూ జి ఎస్ టి తగ్గింపు వలన కొనుగోలు ధరలో వినియోగదారుడికి కలిగిన వ్యత్యాసాన్ని లాభాలుగా మలిచేందుకు వ్యాపార వర్గాలు ప్రయత్నిస్తున్నారు. ఎమ్మార్పీ ధరలను పెంచే ఆలోచనలో కంపెనీలు ఉన్నట్టు తెలుస్తుందని పేర్కొన్నారు.ప్రభుత్వ ఉద్దేశం ప్రజలకు చేరాలంటే ఇప్పట్లో ఎమ్మార్పీ ధరలను పెంచకుండా చూడాలని కచ్చితంగా నియంత్రించవలసిన బాధ్యత ప్రభుత్వం ఉందని అన్నారు.. అప్పుడే సామాన్య ప్రజలకు సైతం మేలు జరుగుతుంది. జీఎస్టీ తగ్గింపును సమర్థవంతంగా అమలు జరగకపోతే ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుందే తప్ప ప్రజలకు మేలు జరగదని వారన్నారు పాత స్టాక్కులను మార్చి వరకు యధావిధిగా అమ్మకాలు



జరుపుకోవచ్చుననీ వ్యాపార వర్గాలకు ప్రభుత్వం కల్పించిన ఉపసమనం కారణంగా కొన్ని వస్తువులుపై జిఎస్టి తగ్గడం లేదు. కారులు బైకులు వంటి వాటిపై జిఎస్టి ప్రభావం కనిపిస్తున్నప్పటికీ నిత్యవసర సరుకులు పై అంతగా ప్రభావం కనిపించడం లేదు. ధరలు పెంచేటప్పుడు మరుసటి రోజే పెరిగిన ధర అమల్లోకి వస్తాయి. ధరలు వెంటనే పెంచేస్తారు. తగ్గించేటప్పుడు మాత్రం మార్చి వరకు ఆగాల్సిన పరిస్థితిలు కల్పిస్తున్నారని అన్నారు.జీఎస్టీ తగ్గింపు పూర్తిస్థాయిలో అమలు జరిగితే ప్రజలకు ఎంతో ఊరట కలిగిస్తుంది. ప్రజలకు మేలు జరుగుతుందనటంలో ఎటువంటి సందేహం లేదు.. ప్రతిపక్షాల సైతం ఒప్పుకొని తీరాల్సిందే.. జీఎస్టీ తగ్గింపుకు తూట్లు పొడవకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టి కచ్చితంగా అమలు జరిపించాలి.రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జీఎస్టీ తగ్గింపును ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రజలకు చేరువయ్యేలా చూడాలని ఎమ్మెల్యేలకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆదేశాలకు అనుగుణంగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు జిఎస్టి తగ్గింపును ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అనేక కార్యక్రమాలు చేస్తూ ఆయన కూడా పాల్గొంటున్నారు. ప్రజలకు మేలు చేయాలన్నదే కూటమీ ప్రభుత్వ లక్ష్యం. అది నెరవేర్చే దిశంగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకుంటుంది. అందులో భాగంగా జీఎస్టీ తగ్గించరనీ తెలియజేస్తూ ఇది ప్రజలకు నూటికి నూరు శాతం అంది తీరాలని అన్నారు.

**కంపెనీలు చేస్తున్న మరో ఘరానా మోసం**

అమ్మకాల కోసం కొన్ని కంపెనీలు ధర పెంచకుండా వస్తువు తూకం తగ్గించి అమాయక వినియోగ దారులను మోసం చేస్తున్నారు. ఉదాహరణకు ఒక లీటర్ ఆయిల్ 150 రూపాయలకు ఒక కంపెనీ కనిష్ట ధర నిర్ణయించి విక్రయిస్తుంటే మరొక కంపెనీ 150గ్రాములు బరువు తగ్గించి ధరలో 5 నుండి 8 రూపాయలు మాత్రమే ధర తగ్గించి విక్రయిస్తుండడంతో తక్కువ ధర అనుకుని వినియోగదారుడు కొనుగోలు చేస్తున్నాడు. ఇక్కడ కొనుగోలు దారుడు నష్టపోతున్నారు. 50 గ్రాములు పేస్టు 35 గ్రాములు గాను 100 గ్రాముల సబ్బులు 90 గ్రాములు గాను విక్రయిస్తున్నారు. ఖచ్చితమైన ప్రమాణికంగా తూనికలు ఉండడం లేదు. ఎప్పుడూ కూడా ఒక వస్తువుకు కేజీ గాని 1/2 కేజీ అని గాని 50 గ్రాములు 100 గ్రాములు అని ప్రమాణికంగా తూనికలు ఉండాలి. పూర్వం నుండి ఈ బరువులకే ధరలు నిర్ణయించి అమలు చేయబడ్డాయి.ఇప్పుడు కొత్తగా కంపెనీలు ఇటువంటి తప్పుడు తూనికలను నిర్ణయించి వినియోగదారులను అయోమయంలో పడేస్తున్నారు. ఒక వస్తువుకు ఖచ్చితమైన ప్రమాణికమైన తూనిక ఉండటం లేదు.ఇది గమనించి ధర ఏదైనాప్పటికీ తూనిక మాత్రం ఒకే విధంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కూటమి నాయకులు గుబ్బల మూర్తి. చోడపనీడి భాస్కరరావు దేవపాటి వెంకటేశ్వరరావు ధూనబోయిన ప్రదీప్ బయ్యే రాంబాబు మహమ్మద్ మీరాన్ షరీఫ్ కొప్పిశెట్టి సత్తిబాబు కొత్తపల్లి వెంకటరమణ దూనబోయిన నారాయణ లు కోరారు.

# దక్షిణ అయోధ్యకు "నూతన" శోభ

## - భద్రాద్రి రామాలయం అభివృద్ధి పనులకు వేగం పెంచాలి - ఆలయ విస్తరణ, ప్రాకార నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి - టిటిడి ఆధ్వర్యంలో ఖమ్మంలో వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం - సోమవారం స్థల పరిశీలన,త్వరలో పనులు ప్రారంభం - దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌తో మంత్రి"తుమ్మల" సమీక్ష





**భద్రాచలం, (రాజధాని వార్తలు):** దక్షిణ అయోధ్య భద్రాద్రి సీతా రామచంద్రస్వామి ఆలయానికి నూతన శోభ సంతరించు కొనుందని ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన భద్రాద్రి ఆలయ అభివృద్ధి పనులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పనులు శరవేగంగా చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌తో పాటు ఆలయ అభివృద్ధి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ఆయన మాటల్లో ఇలా....మాడ వీధుల విస్తరణకు దిశానిర్దేశం."ఆలయ విస్తరణ కోసం భూసేకరణ పూర్తయింది. ఇప్పుడు ఆలయం చుట్టూ ఉన్న మాడ వీధుల విస్తరణ పనులు, ప్రాకార గోడల నిర్మాణాలు తక్షణమే ప్రారంభించాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఆగమశాస్త్ర ప్రమాణాలకు అనుగుణంగా ఆర్కిటెక్ట్ రూపొందించిన డిజైన్లను ఫైనల్ చేసి ఆలయ రూపకల్పనను వేగవంతం చేయాలని సూచించారు.ఆగమశాస్త్రానికి అనుగుణంగా రూపకల్పన....

ఆలయ నిర్మాణంలో ప్రతి అంశం ఆగమశాస్త్రం ప్రకారం ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. "భద్రాద్రి ఆలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం. దీనిలో ఏ దశలోనూ నిర్లక్ష్యం ఉండరాదు" అని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

**భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యం....**

భక్తులకు వసతి, రవాణా, పార్కింగ్, నీటి సదుపాయాలు వంటి మౌలిక వసతులు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. భద్రాద్రి రామాలయం పునరుద్ధరణ పూర్తయిన తర్వాత దేశవ్యాప్తంగా భక్తులను ఆకర్షించేలా ఉండాలని అన్నారు.

**అభివృద్ధి పనులపై నిరంతర పర్యవేక్షణ....**

ఆలయ అభివృద్ధి పనులు సమయ పాలన ప్రకారం సాగుతున్నాయో లేదో నిరంతరంగా పర్యవేక్షించాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ప్రతి దశ పనుల పురోగతిపై అధికారులు సమయానుకూల నివేదికలు సమర్పించాలని సూచించారు.భద్రాద్రి రామాలయం పునరుద్ధరణ పనులు పూర్తయిన వెంటనే అక్కడ విశాలమైన యజ్ఞశాల, రామకోట మాడ వీధులు, ఆధునిక కట్టడాలతో కొత్త చరిత్ర సృష్టించనున్నట్లు ఆయన తెలిపారు.

**రాష్ట్రంలో ఆధ్యాత్మిక పునరుజ్జీవనం లక్ష్యం...**

రాష్ట్రంలోని ప్రాముఖ్యమైన దేవాలయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి తెలిపారు. భక్తుల విశ్వాసాన్ని కాపాడేలా దేవాదాయ శాఖ పనులు పారదర్శకంగా కొనసాగుతున్నాయని, భద్రాద్రి రామాలయం అభివృద్ధి ద్వారా తెలంగాణలో ఆధ్యాత్మిక పునరుజ్జీవనానికి నాంది పలుకుతుందని అన్నారు. ప్రభుత్వం భక్తుల నమ్మకాన్ని కాపాడే విధంగా దేవాదాయ శాఖను పారదర్శకంగా నడిపిస్తోంది. ఆలయాల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను కాపాడుతూ అభివృద్ధిని సమతుల్యంగా కొనసాగిస్తాం" అని మంత్రి స్పష్టం చేశారు. ఖమ్మంలో టిటిడి ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కోసం మూడు అనువైన ప్రాంతాలను జిల్లా కలెక్టర్ టిటిడి అధికారులకు ప్రతిపాదించినట్లు తెలిపారు. "సోమవారం టిటిడి అధికారులు ఖమ్మం నగరానికి వచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి ఆలయ స్థలాన్ని ఖరారు చేస్తారని మంత్రి తుమ్మల వెల్లడించారు.

ఈ కొత్త ఆలయం నిర్మాణం పూర్తయితే ఖమ్మం జిల్లాలో భక్తి, పర్యాటక రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. తిరుమల తత్వం, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో భక్తులకు మరింత దగ్గరగా ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడుతుందని తుమ్మల అన్నారు.

# సూపర్ జి. ఎస్.టి సూపర్ సేవింగ్స్‌లో భాగంగా రెండు రోజుల పాటు ఎలక్ట్రానిక్ పరికరాల ఎగ్జిబిషన్ నిర్వహించాలి

## - టి.సి లో స్పష్టం చేసిన జిల్లా కలెక్టర్ ఎస్ రామ సుందర్ రెడ్డి



**విజయనగరం, (రాజధాని వార్తలు):** సూపర్ జి ఎస్ టి – సూపర్ సేవింగ్స్ క్యాంపెన్‌లో భాగంగా ఈ నెల 10, 11 తేదీలలో రెండు రోజుల పాటు ఎలక్ట్రానిక్ పరికరాల ఎక్సిబిషన్ కం సేల్ ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాం సుందర్ రెడ్డి ఆదేశించారు. ఈ ఎగ్జిబిషన్లను మండల స్థాయి, నియోజకవర్గం మున్సిపాలిటీ, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. శుక్రవారం కలెక్టర్ టేలికాన్ఫరెన్సు ద్వారా అధికారులతో జి ఎస్ టి కాంపెయిన్, రక్షిత తాగు నీటి సరఫరా, ఈ క్రాప్ బుకింగ్ తదితర అంశాల పై మాట్లాడారు. రక్షిత తాగు నీటి సరఫరాపై పనిచేస్తున్న అన్ని స్కీంలపై ఎస్.ఓ.పి ని తయారు చేసి వెంటనే సమర్పించాలని ఆర్ డబ్ల్యు ఎస్.ఈ కవిత కు సూచించారు. పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గ్రామాల్లో ఎటువంటి వ్యాధులు వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ క్రాప్ నమోదు ఈ నెల 25 లోపల పూర్తి చేయాలని, అందుకోసం వ్యవసాయ అధికారులకు మండల రెవిన్యూ అధికారులు, సర్వేయర్లు సహకరించాలని తెలిపారు. వ్యవసాయేతర, ప్రభుత్వ భూములన్నింటిని నమోదు చేయవలసి ఉందని, ఈ విషయంలో రెవిన్యూ. డివిజనల్ అధికారుల భాగస్వామ్యం ముఖ్యమైనదని అన్నారు.

# కిడ్నీ బాధితునికి వైసిపి నేత కుంచే రమణారావు ఆర్థిక సాయం

**అమలాపురం, (రాజధాని వార్తలు):** అమలాపురం రూరల్ మండలం బండారులంక శ్రీరామ్ నగర్‌కు చెందిన చేట్ల నాగేశ్వ రరావు కుమారుడు రామ్మోహన్ రావు కిడ్నీ సమస్యతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సీనియర్ వైసిపి నేత,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు కిడ్నీ బాధితుడు రామ్మోహన్ రావు వైద్యానికి ఆర్థిక సాయం అందించారు. శుక్రవారం అమలాపురం లోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావు రూ.10 వేలు చెక్ ను రామ్మోహన్ రావు అతని తల్లికి అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావుకు రామ్మోహన్ రావు అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర ఎస్ సి సెల్ కార్యదర్శి సరెళ్ల రామకృష్ణ వైసిపి నాయకులు పందిరి సుబ్బరాజు, శ్రీను, నేరేడుమిల్లి శ్రీను,నేలపూడి సుగంధ




కుమార్,విప్పర్తి రమేష్, దంగేటి సుబ్బు, గంటా లక్ష్మీ ప్రసాద్, గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# 42% బీసీలకు రిజర్వేషన్ కల్పించాలి : రేగా కాంతారావు




**కొత్తగూడెం, (రాజధాని వార్తలు):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు పినపాక మాజీ ఎమ్మెల్యే శ్రీ రేగా కాంతారావు 42% బీసీ రిజర్వేషన్ల అంశంపై విలేకరుల సమావేశం నిర్వహించారు.రేగా కాంతారావు ఈ సందర్భంలో మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీక అయిన బీసీ వర్గాల హక్కులను కాపాడడం ప్రతి తెలంగాణవాడి బాధ్యత. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వడం కేసీఆర్ ప్రభుత్వం చేసిన మహోన్నత నిర్ణయం. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని చూస్తే అది బీసీ వర్గాలపై పెద్ద అన్యాయం అవుతుంది. బీసీలను మోసం చేసే ప్రయత్నం చేస్తే అన్ని బీసీ సంఘాలను ఏకం చేసి బిఆర్ఎస్ పార్టీ తరపున పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం అని గట్టిగా హెచ్చరించారు.అలాగే ఆయన అన్నారు "కాంగ్రెస్ ప్రభుత్వం హామీలతో మోసం చేస్తూ, బీసీ వర్గాలను పక్కన పెట్టే విధానాన్ని కొనసాగిస్తే ఉద్యమాలు తప్పవు. బీసీల హక్కుల కోసం అవసరమైతే మళ్ళీ ప్రజా పోరాటమే మార్గం అవుతుంది" అని అన్నారు. రేగా కాంతారావు చివరగా బీసీ వర్గాలు, పార్టీ నాయకులు, ప్రజలు అందరూ ఒకే వేదికగా నిలబడి 42% బీసీ రిజర్వేషన్లను కాపాడుకుందాం – ఇది బీసీల హక్కు, తెలంగాణ ఆత్మగౌరవం అని పిలుపునిచ్చారు.

# మర్రి వలసలో "పోటీ పడుదాం" కార్యక్రమం



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** మండలంలోని మర్రివలస పాఠశాలలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.చంద్రరావు ఆధ్వర్యంలో పోటీ పడదాం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలలో ప్రాథమిక స్థాయి నుండి పోటీ తత్వాన్ని పెంపొందించడమే "ప్రపంచంతో పోటీ పడుదాం" అనే వినూత్న కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గణితం, ఇంగ్లీషు, సైన్సు మొదలగు అంశాలపై ఎప్పటికప్పుడు పోటీలు నిర్వహించడం జరుగుతున్నదని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం వలన మంచి ఫలితాలు సాధించవచ్చునని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లోకేశ్వరి పాల్గొన్నారు.

rajadhanivartalu.com



# అన్ని వర్గాలకు ప్రయోజనకరం సూపర్ జీఎస్టీ : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి

## - మహారాజా సంగీత కళాశాలలో ఎగ్జిబిషన్ ప్రారంభం







**విజయనగరం, (రాజధాని వార్తలు):** అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం కల్గించే విధంగా జిఎస్టి శ్లాబులను ప్రభుత్వం సవరించిందని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి చెప్పారు. దీనిని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జిఎస్‌టి తగ్గింపు ద్వారా ప్రజలకు మేలు చేసే ఉద్దేశ్యంతో, స్థానిక మహారాజా ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో వాణిజ్య పన్నులశాఖ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఏర్పాటు చేసిన రెండు రోజుల ప్రదర్శన మరియు విక్రయాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్‌లో రంగా మోటార్స్, మయూర్ ఏజెన్సీస్, శ్యామ్ మోటార్స్, వేణుగోపాల్ ఆటోమొబైల్స్, సోనో విజన్, ఫ్రీజ్ పాయింట్, సాయిసంపత్ ఫ్రీజ్ పాయింట్, ఎస్.ఎస్.కంప్యూటర్స్, హెచ్‌పి కంప్యూటర్స్, రత్నం మిల్‌స్టోర్స్, గాంధి మిల్ స్టోర్స్, ఎస్‌ఎల్‌ఆర్ సైకిల్స్, టైర్ హౌస్, రవీరా సర్జికల్స్, ఎస్‌విఎన్ ఆప్టికల్స్, వాసు ఆప్టికల్స్, పవన్‌శేఖర్ ఆటోమొబైల్స్, స్కై సోలార్ ప్రొడక్ట్స్, మైక్రో టెక్నాలజీస్, ఇండో అమెరికన్ వాటర్ సిస్టమ్స్, స్టార్ ఇన్సూరెన్స్, లక్ష్మి హుందాయ్, జైభేరి ఆటోమొబైల్స్, బజాజ్ ఇన్సూరెన్స్ తదితర సంస్థలు స్టాల్స్ ఏర్పాటు చేసి, జిఎస్టి తగ్గింపు ప్రయోజనాలను అందిస్తున్నాయి. ఈ స్టాల్స్ అన్నిటినీ కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వినియోగదారులకు ప్రయోజనం కల్గించే విధంగా జిఎస్‌టిని నాలుగు శ్లాబులనుంచి రెండే శ్లాబులకు పరిమితం చేయడం జరిగిందన్నారు. సామాన్యులు ఉపయోగించే 99 శాతం వస్తువులను 5 శాతం శ్లాబు పరిధిలోకి చేర్చారని, ఎలక్ట్రానిక్ పరికరాలు, వాహనాలను 18 శాతం పరిధిలోకి తెచ్చారని, ఆరోగ్యభీమాపై పన్నును పూర్తిగా తొలగించారని తెలిపారు. దీనివల్ల సామాన్య ప్రజలకు అవసరమైన ముఖ్యమైన వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయని వివరించారు. ఈ ప్రయోజనాలను ప్రజలకు వివరించేందుకు "సూపర్ జిఎస్‌టి–సూపర్ సేవింగ్స్" పేరుతో నెలరోజులపాటు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామాలు నుంచి జిల్లా వరకు అన్ని స్థాయిల్లో భారీ ఎత్తున ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, ప్రజలకు చైతన్యం కల్గించేందుకు కృషి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. తగ్గిన ధరలను వివరిస్తూ షాపులదగ్గర కూడా బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇంటింటి ప్రచార కార్యక్రమాలతోపాటు పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు వద్ద కూడా ప్రత్యేక సదస్సులను నిర్వహించడం జరుగుతోందన్నారు. జిఎస్టి తగ్గింపు వల్ల సామాన్యులపై భారాలు తగ్గుతాయని, ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు రావడం ద్వారా, ఉపాధి అవకాశాలు పెరిగేందుకు అవకాశం కలుగుతుందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎస్‌టి జాయింట్ కమిషనర్ జి.నిర్మలాజ్యోతి, సహాయ కమిషనర్లు, వాణిజ్యపన్నుల శాఖ అధికారులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ నుంచి కాపుగంటి ప్రకాష్ తదితర ప్రతినిధులు, ప్రభుత్వ సంగీత కళాశాల ప్రిన్సిపల్ మండపాక నాగలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

# నెహ్రూ స్కూల్లో పుస్తకాలు, యూనిఫామ్ ఇవ్వలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన





**భీమునిపట్నం, (రాజధాని వార్తలు):** విద్యాసంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు గడిచినా ఇప్పటికీ విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్ అందకపోవడంతో గురువారం విద్యార్థుల తల్లి తండ్రులు భీమిలి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఉన్నత పాఠశాల స్కూల్ ఆవరణలో ఆందోళన చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు అవుతున్న ఇంతవరకు వారికి యూనిఫామ్, పుస్తకాలు అందలేదని వాపోయారు. అచ్చు పుస్తకాలు అందుక విద్యార్థులు ఏం చదవాలో, ఎలా చదవాలో తెలియక ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు 33 మంది విద్యార్థులకు యూనిఫాం కూడా ఇవ్వకపోవడంతో బాలికలు ఎలిమెంటరీ స్కూల్లో ఇచ్చిన పాత యూనిఫాం వాడుతున్నారని చెప్పారు. బాలురు సివిల్ డ్రెస్ లో స్కూల్‌కి వస్తున్నారనీ, బూట్లు ఇచ్చారని యూనిఫాం లేకుండా బూట్లు వేసుకోలేరనీ అన్నారు. ఈ విషయమై పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుమల శ్రీదేవిని వివరణ కోరగా ఈ విషయంలో సాంకేతిక సమస్య ఉందని, మేకపింగ్ సరిగ్గా జరిగని కారణంగా పుస్తకాలు, యూనిఫాం ఇవ్వలేదని ఉన్నతాధికారులు దృష్టిలో పెట్టామని వచ్చిన వెంటనే విద్యార్థులకు అందజేస్తామనీ చెప్పారు.

ఎంఈఓ 2 అట్టాడ జయప్రదని వివరణ కోరగా మిగిలిన క్లస్టర్లలో కూడా ఈ సమస్య ఉందని మండలంలో నూతనంగా చేరిన సుమారు 174 మంది విద్యార్థులు పాఠ్యపు స్తకాలు, యూనిఫాం అందలేదని ఉన్నతాధికారులకు ఇండెంట్ పెట్టడం జరిగిందని తెలిపారు.

# హెల్త్ కేర్ వర్కర్లకు హైపాటైటిస్ వ్యాక్సిన్ వేయించిన డాక్టర్ సైదులు, సూపరింటెండెంట్ డా.రామకృష్ణ





**భద్రాచలం, (రాజధాని వార్తలు):** నేషనల్ వైరల్ హేపాటైటిస్ కంట్రోల్ కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు డి ఎం హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి సూచనల ప్రకారం వైద్య ఆరోగ్య కేంద్రాలలో పనిచేసే అధికారులు, సిబ్బంది మరియు వర్కర్లందరూ హెపటైటిస్ బి వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా తీసుకోవాలని అదనపు వైద్యాధికారి డాక్టర్ సైదులు అన్నారు. శుక్రవారంనాడు ఏరియా ఆసుపత్రి భద్రాచలంలో హెల్త్ కేర్ వర్కర్లకు హెపటైటిస్ బి వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టరు. సైదులు మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో పనిచేసే సిబ్బంది తాను చేస్తున్నటువంటి పనిలో భాగంగా తెలిసో తెలియకనో వృత్తిలో భాగంగా హెపటైటిస్– బి బారిన పడే ఆస్కారం ఉంటుందని అన్నారు. ఆస్పత్రిలో పనిముట్లు, సిరంజిలు, బెడ్లు, ఫ్లోరో, ఇతర కలుషిత వ్యర్థాలను తాకినప్పుడు ఈ వ్యాధి బారిన పడితే సిరోసిస్ (కాలేయం పనిచేయక), కాలేయ క్యాన్సర్ సోకే వీలుందని, అందువల్ల హెల్త్ కేర్ సిబ్బంది అందరూ ముందస్తుగా హెపటైటిస్ బి వాక్సినేషన్ ఇస్తున్నట్లు ఆయన అన్నారు. ప్రతి ఒక్క సిబ్బంది హెపటైటిస్ వ్యాక్సినేషన్ తీసుకోవాలని ఆయన కోరారు. జిల్లాలోని మిగతా అన్ని ఆసుపత్రిలలో పనిచేసే సిబ్బందికి హెపటైటిస్ బి వ్యాక్సినేషన్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ వ్యాక్సినేషన్ మూడు డోసుల్లో ఉంటుందని, ప్రస్తుతం ఇచ్చే డోసు జీరో డోస్ అని, మిగిలిన రెండు డోసులను కూడా నిర్లక్ష్యం చేయకుండా నిర్దేశించిన సమయానికి అనుకూలంగా తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం జిల్లా పోగ్రామ్ పర్యవేక్షణ అధికారి డాక్టరు పుల్లారెడ్డి హైపోటైటిస్ బి వ్యాక్సిన్ తీసుకోవడం వలన కలిగే ఉపయోగాలు మరియు సిబ్బందికి ఉన్న అపోహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ రామకృష్ణ, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చైతన్య, జిల్లా ప్రోగ్రాం అధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదనపు పౌర సంబంధాల అధికారి కార్యాలయము భద్రాచలం నుండి జారీ చేయడం అయినది.

# నవంబర్ 5న వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవం

## - రక్తదానం సేవా కార్యక్రమాలు నిర్వహణ - జర్నలిస్టుల సమస్యలు పరిష్కారంపై మరోసారి మంత్రులకు వినతి





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవము సందర్భంగా నవంబర్ 5న పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు విశాఖ జిల్లా అధ్యక్షులు పి నారాయణ లు తెలిపారు.. ఈ మేరకు శుక్రవారం అక్కయ్యపాలెం జంక్షన్‌లో ఉన్న ఒకే ప్రైవేటు హెూటల్లోఏపి వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్.. బ్రాడ్ కాస్ట్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ల కార్యవర్గ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సభ్యులంతా పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు.. నవంబర్ 5న రోటరీ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించడంతోపాటు కొన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించామన్నారు.. ప్రతి ఏటా అన్నదానం ..వస్త్రదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నమ న్నారు.. ఈ ఏడాది కూడా రాష్ట్రవ్యాప్తంగా యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నామన్నారు.. తెలుగు రాష్ట్రాల్లో ఈ కార్యక్రమాలు జరుగుతాయన్నారు.. ఇక రాష్ట్రంలో జర్నలిస్టుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి సంబంధించి ఆయా ప్రాంతాలు వారిగా మంత్రులకు మరోసారి వినతి పత్రాలు ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఇప్పటికే తమ రాష్ట్ర నాయకులు పలువురు మంత్రులకు వినతి పత్రాలు అందజేశారు అని వీరు చెప్పారు.

జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని ..పెన్షన్ సదుపాయం కల్పించాలని సుమారు11 డిమాండ్ల సాధన కోసం నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నామ న్నారు. ఈ సమావేశంలో విశాఖ జిల్లాకార్యదర్శి జి.శ్రీనివాస్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు డి. రవికుమార్.. పి.ఎస్.ప్రసాద్ ఉపాధ్యక్షులు బి శివప్రసాద్,ఎన్ రామకృష్ణ, జాయింట్ సెక్రెటరీ నగేష్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆనంద్ ..ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు,కార్యదర్శి మదన్, స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ ప్రతినిధులు డి.చక్రధరరావు, హరి, కె.వి శర్మ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి




**భద్రాచలం, (రాజధాని వార్తలు):** దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లు మరియు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు కలిసి భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు టి ఏ పి ఆర్ పి ఏ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ మరియు భద్రాచలం డివిజన్ కమిటీల ఆధ్వర్యంలో బ్యానరు ప్రదర్శిస్తూ కేంద్ర ప్రభుత్వ రాష్ట్ర ప్రభుత్వ, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా అధ్యక్షులు చల్లగుండ్ల నాగేశ్వరరావు, భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. అనంతరం సమస్యలతో కూడిన రెండు మెమోరాండంలను భద్రాచలం సబ్ కలెక్టర్ శ్రీమృణాల్ శ్రేష్టగారిని కలిసి భారత రాష్ట్రపతి ముర్ముకి మరియు రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర చీఫ్ సెక్రటరీకి ఈ రెండు మెమోరాండములు పంపించవలసినదిగా కోరుతూ సమర్పించడం అయినది. అనంతరం జరిగిన నిరసన సమావేశంలో జిల్లా అధ్యక్షులు చల్లగుండ్ల నాగేశ్వరరావు భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈరోజు దేశవ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో మరియు డివిజన్ కేంద్రాలలో నిరసనలు చేసి మెమొరాండాలు పంపించవలసినదిగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ పిలుపుమేరకు ఈనాడు ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు చల్లగుండ్ల నాగేశ్వరరావు భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు టెలికాం జిల్లా నాయకులు విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం. పోస్టల్ డిపార్ట్మెంట్ నాయకులు నిర్మలానందం. నాయుడు రామారావు. ఐటీసీ నాయకులు అజయ్ ఆర్టీసీ నుండి మురళీకృష్ణ. జిసిసి నుండి పి.కోటేశ్వరరావు మరియు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లనాయకులు సుబ్బయ్య చౌదరి. పంపన సత్యనారాయణ. ఎస్ రాజబాబు. జి మురళీకృష్ణ. నాళం సత్యనారాయణ. ఏ ఎస్ ఐ .బి. నరసింహారావు. వి రాంబాబు తదితరులు ఈ నిరసన కార్యక్రమములో పాల్గొన్నారు.

# యువతకు ప్రోత్సాహకంగా క్రికెట్ కిట్ల అందజేత

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** యువతను క్రీడల్లో ప్రోత్సహించే ఉద్దేశంతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా కిట్లను అందజేస్తున్నట్లు కోవూరు ఎమ్మెల్యేవేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విపిఆర్ వికాస్ కార్యక్రమంలో భాగంగా కోవూరు మండలం పడుగుపాడు బిట్ – 1, బిట్ – 2 లకు సంబంధించిన యువకులకు 15 క్రికెట్ కిట్లను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి క్రీడాకారులను ప్రోత్సహించడంలో ఎప్పుడూ ముందుంటారని, ఆయన ప్రోత్సాహంతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విపిఆర్ వికాస్ పేరుతో యువతకు కిట్లు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. యువత క్రీడల్లో రాణిస్తే తాము ఎంతో సంతోషిస్తామని వెల్లడించారు.

యువత క్రీడల్లో రాణిస్తూ అటు శారీరక దృఢత్వం తో పాటు మానసిక ఉల్లాసం పొందాలన్నారు. యువతను ప్రోత్సహించేందుకు ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్, టిడిపి నాయకులు జెట్టి మదన్ రెడ్డి పడుగుపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు రమేష్ మరియు కరేటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
# 9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యన్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్శిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్శిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మండడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎక్స్ప్లానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# “నాతోనే మార్పు” కు పూనుకోవాలి





**సామర్లకోట, (రాజధాని వార్తలు):** “బాలికగా నాతోనే మార్పు రండి ముందుకు” నినాదంతో బాలికలు ముందడుగు వెయ్యాలని, ఈ లక్ష్యంతో ఏడాది బాలికా సంరక్షణ, బాలికా చట్టాలపై ప్రత్యేక సదస్సులు నిర్వహిస్తున్నట్టు ఐసిడిఎస్ సిడిపివో జి ఉష అన్నారు. సామర్లకోట బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి హెచ్ లక్ష్మి ఆదేశాల మేరకు ఐసిడియస్ పెద్దాపురం ప్రాజెక్ట్, విద్యా శాఖ, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు తోట కూరసాయి రామకృష్ణ అధ్యక్షతన అంతర్జాతీయ బాలికా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా ప్రాజెక్ట్ అధికారిణి జి ఉష, మండల విద్యాశాఖ అధికారులు వై శివ రామకృష్ణ, పి పుల్లయ్య విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారిణి ఉష మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం అంతర్జాతీయ బాలికా దినోత్సవం అక్టోబర్ 11న నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతీ సంవత్సరం ఒక అంశంపై అవగాహన కల్పించడం జరుగుతుండగా ఈ సంవత్సరం “బాలికగా నాతోనే మార్పు – రండి ముందుకు” అనే అంశంపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు, విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస, బలవంతపు బాల్య వివాహంపై, వివక్షత పై అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను, బాల్య వివాహాలు వల్ల జరిగే అనర్ధాలను నివారించి, వారి హక్కులను తెలియజేసేందుకు ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ప్రకటించిందన్నారు. అమెరికన్ పౌర హక్కుల కార్యకర్త ఎలానార్ రూజ్వేల్ట్ పుట్టిన రోజైన అక్టోబర్ 11న అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా ఐక్య రాజ్యసమితి గుర్తించిందన్నారు. 2012 సంవత్సరం అక్టోబర్ 11న తొలిసారిగా ఈ దినోత్సవంను జరపడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాది కారులు వై శివరామకృష్ణ, పి పుల్లయ్యలు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఒక లక్ష్యం ఉండాలని, విద్యార్థి లక్ష్యం వైపు తప్ప వ్యామోహాల వైపు మరలకూడదన్నారు. బాలికలు విద్యార్థి దశ నుంచి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. “బాలికను రక్షిద్దాం...బాలికను చదివిద్దాం” అనే విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ఎవరైనా ఆకతాయిలు బాలలను ప్రేమ పేరుతో వేధించిన, లైంగిక వేధింపులకు గురి చేసిన బాల్య వివాహాలు ఎక్కడైనా జరుగుతున్నట్టు సమాచారం తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా పోలీసు 112 కి ఫోన్ చేసి సమాచారం అదించాలని అన్నారు. జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి శ్రీనివాస రావు మాట్లాడుతూ బాల్య వివాహం అంటే అమ్మాయికి 18 సంవత్సరాలు నిండకుండా బాల్య వివాహం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోక్సో చట్టం ప్రకారం అబ్బాయి మీద చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే, 0 నుండి 18 సంవత్సరాలలోపు బాల బాలికలకు ఏవిధమైన సమస్యలు ఎదుకొన్నట్లైతే చైల్డ్ హెల్ప్ లైన్ ఉచిత సర్వీస్ నెంబర్ 1098 లేదా పోలీస్ 112 కి ఫోన్ చేసి సమాచారం తెలియజేయాలని చెప్పారు. సురక్షిత మైన స్పర్శ మరియు అసురక్షిత మైన స్పర్శ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడియస్ సూపర్ వైజర్లు ఉమాదేవి, నళిని, బీబి, నిర్మల, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి శ్రీనివాస రావు, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శి అనూష, క్రాఫ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి బి లక్ష్మి, హెడ్ కాన్స్టేబుల్ అచ్చిబాబు, అంగన్వాడీ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# కరపలో “సూపర్ జీఎస్టీ – సూపర్ సేవ్ 2.0” అవగాహన సదస్సు

## – జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ఉపశమనం : ఎంపీడీవో శ్రీనివాసరావు



**కరప, (రాజధాని వార్తలు):** మండల కేంద్రమైన కరప గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం “సూపర్ జీఎస్టీ – సూపర్ సేవ్ 2.0” అవగాహన సదస్సు పంచాయతీ కార్య దర్శి యు.నిర్మలాదేవి ఆధ్వర్యంలో మండల అభివృద్ధి అధికారి సలాది వెంకట శ్రీనివాసరావు, డిప్యూటీ కమర్షియల్ టాక్స్ అధికారి దుర్గారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చిరంజీవి కళ్యాణ మండపంలో నిత్యావసర కిరాణా, ఎలక్ట్రానిక్ వస్తువుల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ల కృషితో పూర్వం నాలుగు స్లాబుల్లో ఉన్న జీఎస్టీని ఇప్పుడు రెండు స్లాబులుగా 5 శాతం, 18 శాతం తగ్గించటం ద్వారా ప్రజలకు గణనీయమైన మేలు చేకూరిందన్నారు.
పన్ను తగ్గింపుతో అనేక వస్తువుల ధరలు తగ్గి సాధారణ ప్రజలకు ఉపశమనం లభిం చిందని తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో “జీఎస్టీ 2.0” బ్రోచర్లను పంపిణీ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. డిప్యూటీ కమర్షియల్ టాక్స్ అధికారి దుర్గారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీ తగ్గింపు నిర్ణయం మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో లాభదాయకం. కొన్ని నిత్యావసర వస్తువులపై పన్ను పూర్తిగా తొలగించబడింది. ఎలక్ట్రానిక్, మొదలగు వస్తువులు కొనుగోలు చేసే సమయంలో ప్రజలు వాటిపై ఉన్న జీఎస్టీ వివరాలు తప్పనిసరిగా గమనించాలి అని సూచించారు. ఈ ప్రదర్శనలో అధికారులు జీఎస్టీ ప్రయోజనాలు, తక్కువ ధరలకు వస్తువుల లభ్యతపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, స్థానిక కిరాణా వ్యాపారులు, మొబైల్ షాప్ యజమానులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వన్యప్రాణి వారోత్సవాల్లో యోగానంద్ విద్యార్థుల ప్రతిభ

**కాకినాడ, (రాజధాని వార్తలు):** జాతీయ వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో కాకినాడ వివేకానంద పార్కు ఆవరణలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జిల్లాలో 84 పాఠశాలు, కళాశాలల నుంచి 628 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాసరచన పోటీల్లో కాకినాడ తిలక్ వీధిలోని యోగానంద్ హైస్కూలుకు చెందిన ఇద్దరు విద్యార్థినులతోపాటు ముగ్గురు విద్యార్థులు చిత్రలేఖన పోటీల్లో బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ టి.వి.రవీంద్ర విజేతలను అభినందించారు. పోటీల్లో విజేతలను కోరంగి మడ అడవులకు సందర్శనకు తీసుకెళ్లడంతోపాటు జిల్లా అటవీ శాఖాధికారి ఎన్.రామచంద్రరావు చేతుల



మీదుగా మెమెంటో, సర్టిఫికెట్ అందజేసినట్టు చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయకుమార్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# మరిడమ్మ అమ్మవారికి బంగారు, వెండి పుష్పాలతో ప్రత్యేక పూజలు

**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం పట్టణంలోని శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానంలో మరిడమ్మ అమ్మవారికి బంగారు, వెండి పుష్పముల ప్రత్యేక పూజలు చేపట్టారు. ప్రతి శుక్రవారం నిర్వహించే పూజల్లో భాగంగా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్, ఆలయ కార్యనిర్వహణాధికారిణి కె విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఈ పూజలు నిర్వహించారు. భక్తులు ఈ పూజలు తిలకించేందుకు రాగా వారికి ప్రత్యేక తీర్ధ ప్రసాదాలను అందజేశారు. ఈ పూజల్లో ఆలయ పండితులు, సిబ్బంది పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan